# వెలుగు

## స్ఫూర్తిదాయక కథలు

## తాతా కామేశ్వరి

**To purchase the book go to**

https://www.amazon.in/s/ ref=nb_sb_noss?
url=search-alias %3Daps&field-
keywords=velugu +kameswari

# వెలుగు స్ఫూర్తిదాయక కథలు

రచయిత్రి : తాతా కామేశ్వరి

మొదటి ప్రచురణ : 2019

© Author

రచయిత్రి చిరునామా :

టి. కామేశ్వరి

Flat No. 803, Tower 5,
CrecentBay Jerbai Wadia Road,
Bhoiwada, Parel, Mumbai-400012. Maharastra
Cell: +91-9959974598, +91-9948028853
Email : tatabhavani2009@gmail.com

కాపీలు : 200

ఖరీదు : 80/-

పుస్తక ప్రచురణ కార్యక్రమ వివరములు:

శ్రీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500 072.

సెల్ : 9391136655, 9550038485

కవర్ ప్రింటింగ్ : వాసు చెన్నుపల్లి

డి.టి.పి & టైపింగ్ :

నల్లపాటి వసంత, స్వామి గ్రాఫిక్స్,

సెల్ : 91-8019132006

# అంకితం

నాకు మానసిక శక్తిని యిచ్చిన సద్గురు శిరిడీ సాయిబాబా గారికి...

నాకు అక్షర జ్ఞానం యిచ్చిన శ్రీ వాగ్దేవి సరస్వతీ దేవికి....

సాక్షాత్తు పరబ్రహ్మ స్వరూపులైన శ్రీ రాఘువ రావు, శ్రీమతి రాజ్యశ్రీ గార్లకు

ఈ పుస్తకం సమర్పణ చెయ్యబడింది.

**శ్రీమతి తాతా కామేశ్వరి**

# పాఠకులకు ప్రార్థన

ఈ కథలలో భాషా పరిజ్ఞాన లోపంగాని తప్పులు వుంటే క్షమించమని ప్రార్థిస్తూ ఈ కథలను ఎలా వ్రాసానో తెలియచేస్తాను. ముందుగా మా చిన్న అమ్మాయి చి॥ భవాని నాచేత పట్టుపట్టి నువ్వు చిన్న చిన్న కథలను వ్రాయగలవు వ్రాయి అని ప్రోద్భలపరచి నాచేత వ్రాయడానికి మానసిక బలాన్ని కలుగజేసింది. లేకపోతే నేను వ్రాయలేను. ఆమెకు నా ఆశీస్సులు. తరువాత మా ఆర్ష ఆనంద కుటీర్ సభ్యులు హైదరాబాద్ మా సీనియర్ గ్రూపు సత్ సంఘం వారు అందరూ ప్రతీ పనికి ప్రోత్సాహపరుస్తూ వుత్సాహం తెప్పిస్తారు. వారికి నా హృదయ పూర్వక నమస్కారములు. ఇంక మా గురు దంపతులు శ్రీ రాఘవరావు గారు, శ్రీమతి రాజ్యశ్రీ గార్లకు, నాకు ఆర్ష విద్య నేర్చుకునే శక్తినిచ్చి, నాకు వారి అనుగ్రహం వల్లనే ఈ కథలను వ్రాయగలిగాను. వారికి భక్తిపూర్వక నమస్కారములు. ఈ పుస్తకం ప్రచురణకు సహాయపడిన వారి అందరికి నా యొక్క కృతజ్ఞతలు. తరువాత ఈ కథలు ఎప్పుడో విన్నవి, చదివినవి. అనుభవంగా తెలుసుకున్నవి, మరల మననం చేసుకుని వ్రాసేను. వీటి తరువాత పురాణ కథలను వ్రాయమని మా అమ్మాయి ఇప్పటి నుంచే అంటోంది. వ్రాయగలిగే శక్తి ఆ పరబ్రహ్మ యివ్వాలి. ఆ సరస్వతీ దేవి నాకు సహకరించాలి. అప్పుడు మరల వ్రాసి మీ ముందర పుస్తక రూపంలో పెడతాను. అన్ని విధాల నాకు తోడ్పడిన నా కుమార్తెలు చి॥సౌ॥ పద్మ, చి॥ భవాని, మా అల్లుడు చి॥ సేగతు, మా మనుమడు చి॥ శ్రీనివాస్ లకు నా యొక్క ఆశీస్సులు. ఈ కథలలో తప్పులు వుంటే క్షమించమని వినతి.

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | పెద్దవారి సలహా | 8,9 |
| 2 | గీతా పఠనం | 10 - 11 |
| 3 | స్వర్గం - నరకం | 12 |
| 4 | సానుభూతి | 13 - 14 |
| 5 | అపనింద | 15 - 16 |
| 6 | సంతృప్తి | 17 |
| 7 | చిల్లుకుండ | 18 |
| 8 | అద్భుత చిత్రం | 19 - 20 |
| 9 | రాజు - సాలీడు | 21 |
| 10 | అవకాశం | 22 - 23 |
| 11 | యముడి శిక్ష | 24 |
| 12 | సమయస్ఫూర్తి | 25 - 26 |
| 13 | కళ్ళున్న కబోది | 27 |
| 14 | చెవిటి కప్ప | 28 - 29 |
| 15 | చావు బ్రతుకులు | 30 |
| 16 | అతి వాత్సల్యం | 31 - 32 |
| 17 | అసంతృప్తి | 33 - 34 |
| 18 | కష్టేఫలి | 35 |
| 19 | ధనం విలువ | 36 |
| 20 | శాంతం | 37 |
| 21 | కిటికీ | 38 |
| 22 | మొహాలీ | 39 |

| | | |
|---|---|---|
| 23 | అహం | 40 |
| 24 | సోమరితనం | 41 |
| 25 | తప్పులు ఎంచటం | 42 |
| 26 | రాజు గారి పరీక్ష | 43 - 44 |
| 27 | ఆచరణ | 45 - 46 |
| 28 | తల్లిదండ్రుల ప్రేమ | 47 - 48 |
| 29 | రామస్తుతి | 49 - 50 |
| 30 | సూరదాసు | 51 |
| 31 | ఉపాధి | 52 - 53 |
| 32 | ప్రతి బింబం | 54 |
| 33 | మనసు | 55 |
| 34 | సమస్య | 56 |
| 35 | మార్గం | 57 |
| 36 | నమ్మకం | 58 - 59 |
| 37 | మనస్సాక్షి | 60 |
| 38 | ఆప్యాయత | 61 - 62 |
| 39 | చిలుక నటన | 63 |
| 40 | ధూషణ | 64 |
| 41 | దాత | 65 - 66 |
| 42 | నిజాయితీ | 67 - 68 |
| 43 | తన లోసుగు | 69 |
| 44 | స్వధర్మం | 70 |
| 45 | అసలైన తీర్పు | 71 - 72 |

| | | |
|---|---|---|
| 46 | సంచిత కర్మ | 73 |
| 47 | దేవునికి కృతజ్ఞత | 74 |
| 48 | అత్యాశ | 75 - 76 |
| 49 | విలువ గల దువ్వెన | 77 - 78 |
| 50 | నిర్మలత | 79 |
| 51 | కష్టార్జితం | 80 |

# పెద్దవారి సలహా

క్రీంచ పట్టణంలో ఒక రాజు వుండేవాడు. అతనికి వృద్ధులను కించపరచడం ఇష్టం. తరువాత వారి రాజ్యంలో వున్న వృద్ధులు ఎందుకూ పనికిరాని వారిగా చూసేవాడు. అతనికి వయసు మళ్ళిన వారంటే చాలా చికాకు. ఇలా వుండగా అతనికి తట్టింది ఏమిటంటే ఈ వృద్ధులను చంపించిస్తే ఖర్చు మిగులుతుంది. తిండికి, మందులకు చాలా ఖర్చు. మన రాజ్యంలో వీరి సంఖ్య తగ్గితే మన రాజ్యం వృద్ధిలోకి వస్తుంది అని అనిపించి, మంత్రి సలహా తీసుకుని ఆ రాజ్యంలో ఒక్క వృద్ధుడు కూడా లేకుండా చంపించాడు. ఆ వూరిలోనే రాము అనే ఇరవై సంవత్సరముల కుర్రవాడు వుండేవాడు. అతను మాత్రం క్రింద అంటే రాము గది క్రింద స్వరంగం తవ్వించి, అక్కడ అతని వృద్ధ తండ్రికి అన్ని సదుపాయాలతో గది కట్టించి ఎవరికీ తెలియకుండా రహస్యంగా తన తండ్రిని, రాజు గారి ఆజ్ఞ తెలియగానే దాచి వుంచి రోజూ తండ్రితో ఒక గంట గడిపి, భోజనం పెట్టి వచ్చేవాడు. ఇలా వుండగా, రాజ్యంలో వర్షాలు లేక భూమి బీటలు వేసి, ఎవరి వద్ద ఒక్క గింజ కూడా ధాన్యం లేకుండాపోయింది. అంటే విత్తనానికి కూడా వడ్ల గింజలు లేవు. ఈ సంగతి, కరవు సంగతి రాము తండ్రికి చెప్పాడు. అతను రాముకి తన వాకిట్లో బాగా యెడ్లసాయంతో దున్నమన్నాడు. ఎందుకు? అని రాము ప్రశ్నిస్తే తరువాత చెప్తాను, బాగా దున్ను అన్నాడు. రాము తండ్రి చెప్పినట్టే చేసాడు. చాలా గుల్లగా భూమి మారింది. వర్షాలు కూడా పడ్డాయి. వర్షాలు రాగానే చిన్న మొలకలు భూమిలోంచి వచ్చాయి. వూరిలో ఎవరి వద్దా ధాన్యం లేవు రాముకి ఎలా వచ్చాయి? అని అందరూ రాముని అడిగితే తన తండ్రి సలహా అని చెప్పాడు. రాముని రాజు పిలిపిస్తే అసలు సంగతి భయపడుతూ రాజు గారికి తండ్రిని దాచిన వైనం చెప్పి అతని సలహాతో తను భూమి దున్నినట్టు, వాన రాగానే మొలకలు

వచ్చినట్టు చెప్పాడు. రాజు గారు రాము తండ్రిని పిలిపించి మీకు ఎలా తెలుసు దున్నితే మొలకలు వస్తాయి అని అంటే, రాము తండ్రి మేము ధాన్యం బస్తాలు తీసుకెళుతున్నప్పుడు ఎంత లేదన్నా కొన్ని గింజలు క్రింద పడతాయి. ఆ గింజలు భూమి అడుగున వుంటాయి అని నాకు తెలుసు. భూమి దున్నితే బైటకు మొక్కలు వస్తాయని నాకు తెలుసు. ఆ సలహా రాముకి ఇచ్చాను అన్నాడు. అప్పుడు రాజు గారికి పెద్దవారి సలహా ఎంత వుపయోగ పడుతుందో తెలుసుకొని పెద్దవారిని చాలా గౌరవించి వారి సలహా తీసుకునేవారు. నిజం తెలుసుకుని పెద్దలు మన ధనం అన్నారు.

# గీతా పఠనం

రామాపురం అనే గ్రామంలో చంద్రయ్యా అనే వృద్ధుడు, అతని మనుమడు శివయ్యతో ఉండేవాడు. చంద్రయ్యా కొడుకు కోడలు పోయాక శివయ్యా భాధ్యత చంద్రయ్యపై పడ్డాది. తాతా మనుమలకు ఒకరిపైఒకరికి చాలా ప్రేమ అభిమానం ఉండేది. తాత చేసినట్టే శివయ్యా చేసేవాడు. తాత మాట పొల్లు పోనిచ్చేవాడు కాదు. శివయ్యకి పది సంవత్సరములు వచ్చేయి. చంద్రయ్యా ప్రొద్దుటే పొలం పనులకు వెళ్ళేముందు, స్నానం చేసి భగవద్గీత పఠించి పొలం పనులకు వెళ్ళేవాడు. తాతతో పాటు మనుమడు ఉండేవాడు, తాతా నువ్వు చదువుతున్నది నేను చదువుతాను అని చంద్రయ్యతో పాటు ఈ బాలుడు గీత పఠించేవాడు. రోజూ వీరి దినచర్య ఇదే. ఈ మనుమడికీ గీత చదువుతూ మూడు నాలుగు సంవత్సరాలు అయ్యింది ఏమీ వంటపట్టలేదు. ఒక రోజు తాతాతో తాతా నేను భగవద్గీత చదువుతున్నాను వెంటనే మరచి పోతున్నాను. ఏమీ అర్థంకాలేదు, నేను యింకా చదవను అంటాడు. చంద్రయ్యా మనుమని ప్రక్కన కూర్చోపెట్టుకుని ఆ బొగ్గులు పోసే గంప ఉన్నది కదా! ఆ గంపను ఆ బొగ్గులు ప్రక్కన పోసి, మన ప్రక్కనే ఉన్న చెరువునుంచి ఆ గంపతో నీరు తీసుకురా! అంటాడు. గంపతో నీరు ఎలా తెస్తాను, అందులో నీరు ఉ ండదే అంటాడు మనమడు. నేను చెప్పినట్టు చెయ్యి అని తాత ఆజ్ఞకి వెంటనే గంపతో నీరు తెచ్చాడు ఒక్కబొట్టు కూడా నీరు గంపలో లేదు, అలా మనుమడిచేత ఆరుసార్లు నీరు తీప్పించాడు నీరు మాత్రం రాలేదు. మనుమడు విసిగిపోయాడు. ఇంక నేను తేను అంటాడు. అప్పుడు చంద్రయ్యా శివయ్యను ఖాళీ గంప చూపించమంటాడు, గంప నీటితో శుభ్రపడి స్వచ్ఛంగా ఉంది. ఆ గంపను చూపించి ఆ గంప ఎంత స్వచ్ఛంగా ఉందో భగవత్‌గీతను నువ్వు చదివితే  అంత స్వచ్ఛంగా ఉంటుంది, నీ మనసులో మలినాలు తొలగి ఆ

గంపలాగే స్వచ్ఛంగా ఉంటుంది. కావున నీవు అర్థం అయినా అవకపోయినా భగవద్గీతను చదువు బాబూ అని మనుమనికి బోధ చేస్తాడు చంద్రయ్య.

# స్వర్గం - నరకం

ఒక ఊరిలో జంగయ్య అనే ఒక వైశ్యుడు ఉండేవాడు. అతనికి సందేహాలు చాలా ఎక్కువ. ప్రతి పనిని చేసే ముందు ఒక సందేహం వచ్చేది. అది అవునా? కాదా? అలా తనలో తానే ప్రశ్నించుకునేవాడు. రోజూ అతని దినచర్య సందేహాలతోనే మొదలు అవుతుంది. ఆ రోజు కూడా అతనికి ఒక సందేహం మనసులో దొలిచేస్తుంది. స్వర్గం అంటే ఏమిటి? నరకం అంటే ఏమిటి? ఎలా ఉంటుంది, అక్కడి పరిస్థితి ఏమిటి? ఇదే అతనికి సందేహం. ఒక వారం రోజులైనా ఇలాగ తనలోతాను తర్కించుకున్నాక ఒక రోజు దేవదూతలు ఆయన వద్దకు వచ్చి జంగయ్య మాతో రండి స్వర్గ-నరకాలు చూపిస్తాం అన్నారు. సరే అని వారితో జంగయ్య బయలుదేరాడు. స్వర్గంలో కాలు పెట్టాక అక్కడ రెండు గదులున్నాయి, అతనిని ముందర ఒక గదిలోకి వెళ్ళమన్నారు. అతను ఆ గదిలోకి వెళ్ళేడు అక్కడ మంచి మంచి రకరకాల వంటకాలు ఉన్నాయి. కానీ ఎవరూ తినలేకపోతున్నారు, ఎందుచేత అంటే వారి వేళ్ళ దగ్గిర నుంచి పెద్ద కర్ర చేతులు పొడుగ్గా కట్టేసి ఉన్నాయి. వారు ఎలా? తింటారు, ఆ చేతులు వంగవు వంటకాల వైపు జాలిగా చూస్తున్నారు. మరల రెండవ గది వద్దకు తీసుకుని వెళ్ళేరు, ముందర గదిలాగే అక్కడి పరిస్థితి ఉంది. కానీ అక్కడివారు చాలా సంతోషంగా ఒకరికి ఒకరు తినిపించుకుని తిని ఆనందం అనుభవిస్తున్నారు. ఆ దూతలు జంగయ్యతో చెప్పేరు ఇది స్వర్గం, ఎందుకంటే ఒకరితో ఒకరు అన్యోన్యంగా ఉండి, సహకరించుకుని స్వర్గానందాన్ని పొందుతున్నారు. ముందర మనం చూసిన గదిలో వారికి ఐకమత్యం లేక వంటలని చూస్తున్నారు తప్ప సహకరించుకోలేదు, ఇదే నరకం. స్వర్గం నరకం అర్థం అయింది కదా! ఇతరులతో అన్యోన్యత కలిగి ఉండండి.

# సానుభూతి

వేణు చాలా తెలివైన బాలుడు. అతని వయసు 7 సంవత్సరములు కాని పన్నెండు సంవత్సరముల పిల్లవానివలె చాలా వివేకంగా ఉంటాడు. అమ్మ నాన్న మాట విని చాలా బుద్ధిగా ఉంటాడు. కానీ వేణుకి ఒక్క కోరిక మాత్రం తీరనిదిగా మనసులో దాగుంది. ఆ కోరిక బొచ్చు కుక్కను తెచ్చుకోడం, కాని వాళ్ళ అమ్మ ససేమీరా కుక్క మన ఇంటికి వద్దు, దానికి సేవ చేయడం కష్టమని చెప్పింది. వేణు మనసులో తీరని కోరిక అయింది. ఒక రోజు వేణు పార్కులో ఆడుకుంటూ ఉండగా వేణు స్నేహితుడు కలిసాడు. వేణు స్నేహితుడు వేణుతో ఈ రోజు కుక్కలు అమ్మే షాపు చూసాను. ఎన్ని బొచ్చు కుక్కలున్నాయో? చాలా ముద్దుగా ఉన్నాయిరా! అన్నాడు. వేణు నాకూ చూపించవా నేను చూస్తాను అన్నాడు. సరే అంటూ ఇద్దరూ బొచ్చు కుక్కల షాపుకు వచ్చేరు, ఆ షాపులో రకరకాల కుక్కపిల్లలని చూసి చాలా ముచ్చట పడ్డారు. ఆ రోజు కొనుక్కోకుండా ఇంటికి వెళ్ళిపోయారు. మరురోజు వాళ్ళ అమ్మని బ్రతిమిలాడి ఐదువందల రూపాయలు తెచ్చుకున్నాడు, షాపు అతను చాలా ఖరీదు చెప్పేడు. వేణుకి ఆ కుక్కలలో ఆఖరుగా మెల్లిగా నడుస్తూ వస్తున్న చిన్న నల్లటి కుక్క నచ్చింది. ఆ షాపతనికి ఈ కుక్క ఎందుకు పరిగెట్టలేదు? అని అడిగేడు, షాపతను ఈ కుక్కపిల్లకు పుట్టినప్పుడే అవిటితనం. ఎముక వంగి ఉంది అని చెప్పాడు. అప్పుడు వెంటనే వేణు ఆ పిల్లనే అడిగి నా దగ్గర ఐదువందల రూపాయలు ఉన్నాయి. మెల్లిగా మీ అప్పు తీర్చుకుంటాను. నాకు ఆ కుక్కపిల్లను దయచేసి ఇప్పించండి అని వేణు, ప్రాధేయ పడ్డాడు, అప్పుడు ఆ షాపతను బాబూ ఈ కుక్క పరుగుపెట్టలేదు, నీతో పరుగులతో అడలేదు కదా? ఆ కుక్కపిల్లనే ఎందుకు అడుగుతున్నావు? ఆ కుక్కపిల్లకు ధర అక్కరలేదు, నేను వూరికే ఇస్తాను తీసుకో అంటాడు. నాకు వూరికే వద్దు, ప్రస్థుతం ఐదువందలు

ఇస్తాను, మిగతా డబ్బు ముందు చెప్పినట్లే వాయిదాలలో ఇస్తాను అంటాడు. బాబూ అదే కావాలని ఎందుకు అడుగుతున్నావు అంటే అప్పుడు తన ప్యాంటు కాలు పైకి ఎత్తి చూపాడు, వేణు పాదం వంకరగా ఉంది. చిన్నప్పుడు పోలియో వచ్చింది నేను అవిటి వాడినే నా అవిటితనంతో పాటు కుక్కలోని అవిటితనం చూసాను. తన యొక్క వివేకం చూపాడు. అవిటితనం శరీరంకి  కానీ మనసుకు కాదు షాపతను చిన్న బాలుని వివేకం చూసి ఆ కుక్కపిల్లను ఇచ్చేడు. వేణు, తనలోని  అవిటితనంని ఎదుటి ప్రాణిలోని లోటు చూసుకుని, ఆ కుక్కపిల్లకు సేవ చేయాలనే తపనతో సానుభూతి చూపాడు.

# అపనింద

గజపతి నగరం విజయనగరం జిల్లాలో ఉంది. ఆ గజపతి నగరంలో జనాభా తక్కువే పిల్లా, పాప, ముసలి, ముతక అందరూ కలిసి కొన్ని వేలలోనే ఉంటారు. సాయంత్రాలు అందరూ నులక మంచాలు వేసుకుని ఎవరి ఇండ్ల ముందు వారు కూర్చుని కాలక్షేపం చేస్తుంటారు.

వీరిలో 70 సం॥ములు పైన ఉన్నవారు నలుగురైదుగురు మగవారు కూర్చుని ఉంటారు. వీరికి పురాణాలు చదివే ఓపిక లేదు, ఒకరిని ఒకరు అనుకుంటూ కాలక్షేపం చేస్తారు. 18,20 సంవత్సరముల ఒక కుర్రవాడు వీరి ముందర నుంచి వెళుతూ ఉంటే ఒక పెద్దాయన ఆ అబ్బాయిని పిలిచి నీ పేరేమిటి అంటే అతను అతని పేరు సోము అని చెప్పేడు, సోము నువ్వు దొంగవి అవునా అంటారు. నేను దొంగను కాదు అని సోము అంటాడు. ఇతను దొంగ అన్న సంగతి పోలీసుల వరకు వెళ్ళింది. పోలీసులు సోముని బందించేరు, అతనికి వారి పెద్దలు హామీ ఇవ్వగా ఆ అబ్బాయిని వదిలేసేరు, కానీ అతను దొంగా అని పోలీసులు జైలులో వేసారు అన్న సంగతి ఊరంతా పాక్కిపోయింది. కొన్ని రోజులు జరిగే సరికి అతనిని ఎవరు చూసినా సోము దొంగ అని అనడం మొదలు అయింది. "సోము"కి పాపం మొహం ఎత్తలేకుండా అయింది. అతను బెంగపెట్టుకోడం మొదలు పెట్టాడు. ఇది చూసి "సోము" పెద్దలు పంచాయితీలో ఈ ముసలి అతని మీద కేసు పెట్టారు. పంచాయితీ పెద్ద ఈ పెద్దాయనను పిలిచి అలా ఎందుకు అన్నావు అంటే నాకు ఇంకో వ్యాపకం లేక పూసుపోక నేను అన్నాను మరేం కారణం కాదు. నన్ను క్షమించండి అంటాడు ఆ పెద్దాయన. అయితే నువ్వు ఏమిటి సోమును అన్నావో అవన్నీ కాగితం మీద వ్రాసి నువ్వు వెళ్ళే తోవలో ముక్కలు చేసి పడేయ్ అన్నాడు. అలాగే ఆ ముసలాయన చేసాడు. మరు రోజు ఆ పంచాయితీ పెద్ద

వద్దకు ఆ పెద్దాయన వెళ్ళేడు నేను చెప్పినట్లు చేసావా అన్నారు "హా: అలాగే చేసానండి" అన్నాడు. అయితే అవన్నీ ఏరి తీసుకు రా! అన్నారు, అలా ఎలా చేస్తాను అవన్నీ ఈపాటికి ఎగిరిపోయి ఉంటాయి, నేను ఎక్కడ ఏరగలను అంటాడు. ఓయీ పెద్దాయనా చూసావా? కాగితం ముక్కలు ఎగిరినట్టే నువ్వు "సోమూ"ని అన్న మాటలు దేశాలు ప్రాకిపోయి అతనికి భవిష్యత్ లేకుండా పోయింది. అందుచే నీవు ఎవరినేనా అనే ముందు అనవచ్చా? అన్న ప్రశ్న వేసుకో, మంచి మాట అను కానీ చెడు అనకు, ఎవరనేనా అనే ముందు ఆలోచించి అనాలి, మాటలు పలికే ముందు లాభనష్టాలు యోచించాలి.

# సంతృప్తి

జయనగరం అనే పట్నంలో ఒక ధనవంతుడు ఉండేవాడు. అతనికి ఆర్జన సంపద ఇంకా ఎక్కువ అవాలని కోరిక ఉండేది. పగలు కష్టపడి ఆర్జించి, రాత్రి కూడా ఎక్కడేనా పని ఉంటే వెళ్ళి పని చేసి సంపాదించేవాడు, ఆ ఊరికి మహా పండితుడు అయిన సాధువు వచ్చాడు. ఊరి చివర బస చేసాడు. ఊరి చివర సాధువు బస చేసాడు అన్న సంగతి ఊరి వారికి తెలిసి ఆ ఊరి ప్రజలు ఆయన వద్దకు వచ్చి ఆశీర్వచనములు తీసుకుని వెళుతున్నారు. ఈ ఊరి ప్రజలు సాధువుని కలియడం అతనికి నమస్కరించి ఆశీస్సులు పొందడం అన్నీ ఇతను కూడా చూసాడు. అతనికి కూడా ఈ సాధువుని కలిసి కొద్దిపాటి ధనం ఇస్తే మంచి పనులకు ఉపయోగడుతుందని కొద్దిగా ధనం తీసుకుని సాధువుకు ప్రణమిల్లి ఆయనకు తను తీసుకెళ్ళిన ధనం ఇచ్చాడు. ఆ సాధువు తీసుకోలేదు. ముందు కొన్ని ప్రశ్నలు మిమ్మల్ని వేస్తాను మీరు జవాబు ఇచ్చేక నేను తీసుకుంటాను అంటాడు సాధువు. సరే అడగండి. సాధువు అతనిని మీ దగ్గర ఇంతే ధనం ఉందా? లేక ఇంకా ఉందా? అంటాడు. స్వామి నా దగ్గర ఇంతే కాదు చాలా ధనం ఉంది అంతే ఉంటే మీకు ఇస్తానా? అంటాడు. నువ్వు ఇంకా ఆర్జిస్తున్నావా? అంటాడు, నేను ఇంకా ఆర్జిస్తున్నా, నా తరాల కోసం అంటాడు. అప్పుడు సాధువు అంటాడు, నేను నీ కంటే గొప్పవాణ్ణి, నీ ధనం నాకు వద్దు. నాకు చూసావా ఆ జోలెలో ఒక జత బట్టలున్నాయి, నీళ్ళు తాగడానికి తంబిడోలు ఉంది అవే నా ఆస్తి. నేను ఇలాగే ఇప్పుడే ఎక్కడికేనా వెళ్ళగలను. నువ్వు నాకంటే పేదవాడివి అంటాడు. నేను పేదవాణ్ణా నాకు బోలెడు ధనం ఉంది అని ఎగరడం మొదలు పెట్టాడు ధనవంతుడు, అయ్యో ఆర్జానా పిపాసా? నీకు ఆర్జనతోనే దాహం అవుతోంది. నీకు తృప్తి లేదు. అందుకు నేనే ధనవంతుడను. నీ డబ్బు నీవు తీసుకో అని ఇస్తాడు. ఆ ధనవంతునికి జ్ఞానోదయం అయి, ఉన్నది అందరికీ ఇవ్వడం మొదలు పెట్టాడు.

# చిల్లు కుండ

సూర్య ప్రకాశరావు గారు అనే పెద్ద జమీందారుగారు ఉండేవారు. వారి ఇంట్లో రాములు అనే బ్టట్రోతు ఉండేవాడు. రాములు చాలా మంచివాడు, స్వామి భక్తి పరుడు ఇంటి పని అంతా చేసేవాడు. యజమాని మీద గౌరవ, మర్యాదలు ఉండేవి. రాములు పనులలో ఒక పని చెరువుకు వెళ్ళి నీరు తేవడం. రాములు రోజూ రెండు కడవలతో నీరు తేచ్చేవాడు. చెరువు నుంచి ఇంటికి వచ్చేసరికి ఒక కడవలో సగం నీరే ఉండేది. రెండవ కుండలో నీరు నిండా ఉండేది. సగం నీరు ఉండే కుండకు ప్రక్కన చిల్లు ఉండేది. ఒకరోజు నిండుగా ఉండే కుండ సగం నీరు ఉండే కుండతో నీవు చాలా వ్యర్థం అయిన దానివి. రోజూ రాములు కావడి కట్టి రెండు కుండలలో నీరు తీస్తాడు. నీ కుండలో నీరు నిండా తీసినా సగం కారిపోతాయి. నీ బ్రతుకు వ్యర్థం అంటుంది. “అయ్యో” నేనేం చేస్తాను, చిల్లు లోంచి నీరు కారుతోంది అంటూ ఏడవడం మొదలు పెట్టింది. దు:ఖంలో రాములన్నా నువ్వు ఎంత కష్టపడినా సగం నీరే వస్తోంది, కాబట్టి, నన్ను తీసి మరొక క్రొత్త కుండ తీసుకో అంటే రాములు సమాధానం ఇచ్చేడు. అయ్యో చిల్లు కుండా నువ్వు నీరుకారుస్తున్న దారివైపు చూడు, అంటే ఆ కుండ చూసింది. అక్కడ ఉన్న మొక్కలు అన్నింటికీ పువ్వులు పూసి అందంగా ఉన్నాయి. చూడు ఆ పువ్వులు అన్నీ నువ్వు దారిలో పోసిన నీటి వల్ల ఆ మొక్కలకు ప్రాణాన్నిచ్చి చిగురించి పువ్వులు పూసేటట్టు అయింది. నువ్వు చిల్లు కుండవు అయినా నువ్వు పోసిన నీటితో దారికి అందం వచ్చింది నేను నీకు చిల్లు ఉందని గమనించాను. ఆ చిల్లు వల్ల మంచి ఫలం దొరికింది. చూసావా? నిన్ను చులకన చేసుకోకు, ప్రతీ దాని వల్ల లాభనష్టాలు ఉంటాయి. ఎవరు ఎవరినీ చులకన చేసుకోకండి. భగవంతుడు ఇచ్చిన ప్రతీ దాంట్లో గుర్తింపు ఉంటుంది తప్పక ప్రయోజనం ఉంటుంది.

# అద్భుత చిత్రం

ఒక రాజు గారు ఉండేవారు ఆయన చాలా మంచి మనిషి, ప్రజలకు ఎనలేని సహాయం చేసి, ప్రజల యొక్క మన్ననలను పొందేరు. కానీ ఆయన యొక్క సంచిత కర్మల వల్ల ఆయనకు ఒక కన్ను కనిపించదు. ఒక ప్రక్క కాలు పని చేయదు. ఇది ఆయన దురదృష్టం. కాని ఆయనకు రాజ్యపాలన చేసే నైపుణ్యం చాలా ఉంది.

ఒక రోజు ఆయన వారి రాజాదర్బారులో గోడలకువున్న వారి యొక్క తర తరాలా చిత్రాలు చూసి ఆనందించేరు. ఆ చిత్రాల లాగే తన చిత్రం కూడా ఆ గోడ మీద స్థాపించాలని వుంది. కానీ ఆయన అంగ వైకల్యం కనిపించకుండా చిత్రం వేయించుకోవాలి, అది ఎలా సాధ్యం అన్న కుతూహలం వచ్చి, ఆ రాజ్యంలో వున్న చిత్ర కారులను రప్పించి, తన చిత్రం బాగా వేసిన వారికి మంచి పారితోషికం ఉంటుంది అని చెప్పేరు. చాలా మంది చిత్రకారులు రాజు గారిని చూసి, వేయలేమని వెళ్ళిపోయారు. ఆఖరున వచ్చి చూసిన ఒక చిత్రకారుడు నేను మీ చిత్రం వేస్తానని కాని నాకు కొద్ది సమయం కావాలి అని అడేగేడు. సరే నీకు కావలసిన సమయము తీసుకో అని రాజు చెప్పేరు. కాల పరిమితి పూర్తికాగానే చిత్రకారుడు "చిత్రం" తీసుకుని వచ్చేడు సభాసదుల మధ్యలో కాలుపెట్టాడు. నేను వేసిన చిత్రం పూర్తి అయింది చూపించమంటారా అని దర్బారులోని రాజు గారితో చిత్రకారుడు అన్నాడు. రాజు ఆతృతతో సరే అన్నారు. ఆ సభలో చిత్రం మీద ఉన్న మఖమల్ బట్ట తీసి చూపించాడు. రాజుతో సహా అందరూ ఆశ్చర్యపోయారు. ఆ చిత్రం చాలా బాగుంది, "చిత్రం" ఎలా ఉంది అంటే? అతను గుర్రం మీద కూర్చుని ఒక కన్ను మూసి బాణం సంధిస్తున్నట్టు ఉంది రాజుగారికి ఒక కన్ను, ఒక కాలు మాత్రమే కనిపించేటట్టు గుర్రం మీద కూర్చున్న రాజుగారి ముఖం బాగా ప్రక్కనుంచే కాలు

కనిపించకుండా చాలా బాగా వేసాడు. సభలోని వారు అతని వివేకానికి కరతాళాలు మ్రోగించారు. రాజుగారిలోని మంచినే గుర్తించి ఆయన చిత్రం వేసాడు. మనం ఎదుటివారిలోని మంచినే చూడాలి, చెడును వదిలి పెట్టాలి. చిత్రకారునిలాగా అందరు చూస్తే చెడు అన్నది ఉండదు, మంచే ఉంటుంది.

# రాజు - సాలీడు

నేరంగ్‌పురంలో ఒక రాజు గారు రాజ్యపాలన చేస్తూ ఉండేవారు. ఆయన పేరు నీరజ వర్మ. ఆతను చాలా మంచి మనిషి. ఆయన అమాయకత్వంతో మంచి మనిషిగా ప్రజలలో గుర్తింపు పొందుతాడు. ఈయన ప్రక్క రాజ్య రాజు నీరజవర్మ పై దండెత్తి ఈయనను ఓడించేడు. నీరజ్ మరల సైనికులను సమ కూర్చుకుని మరల యుద్ధం చేసి ఓడిపోయాడు. ఇలాగ నాలుగు సార్లు యుద్ధం చేసి ఓడి పారి పోయాడు. ఇలాగ యుద్ధం చేయడమేకాని ఫలితం లేకపోయి, ఆయనకు అలసట వచ్చి, ఒక గుహలో శత్రువులు చూడకుండా కూర్చున్నాడు. అతనికి తనపై విసుగు కోపం వచ్చేసాయి. నేను ఎంత వరకు ఈ శత్రు రాజు నుంచి తప్పించుకు తిరుగుతాను. ఇంక నా వల్ల అయేపని కాదు. నేను ఎక్కడికేనా పారిపోయి మిగిలిన ధనంతో బ్రతకడం మంచిది అని తలిచేడు. నీరజవర్మ అలా ఆలోచిస్తూ తను ఉన్న గుహలో పైకి చూసాడు ఒక సాలెపురుగు గూడు కట్టుకోడానికి చేసే ప్రయత్నం అతను చూస్తున్నాడు. క్రిందికి జారి మరల పైకి అతి కష్టపడి పైకి ఎక్కుతోంది, సాలెపురుగు ఆఖరికి తన గూడు కట్టే ప్రయత్నంలో సఫలత చెంది, ఆనందించింది. అప్పుడు రాజు సాలెపురుగును స్ఫూర్తిగా చేసుకుని మరల విసిగిపోకుండా యుద్ధానికి వెళ్ళి, గెలిచి, తన రాజ్యం సంపాదించుకున్నాడు. ఏ పని చేసినా 'ఓర్పు' అవసరం. ఓర్పుతో చేసిన పని సఫలం అవుతుంది, అని రాజుగారు గ్రహించారు.

# అవకాశం

ఒక ఊరిలో ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన ఒక ఆలయంలో పూజారిగా ఉండేవాడు. దేవుని మీద ఎనలేని భక్తి, మరియు గుడిని వదలి ఒక్కక్షణం కూడా ఉండలేని పరిస్థితిలో ఉండేవారు. యెప్పుడూ భగవంతుని కథలు చదివి అందరికీ వినిపించేవాడు. ఆ ఊరి ప్రజలకు పూజారి మీద ఎనలేని గౌరవ మర్యాదలు కలిగి ఉండేవారు. ఆయన మాట వేదవాక్కు. ఇలా చాలా రోజులు గడిచేయి. అనుకోకుండా ఆ గ్రామంలో వరదలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ప్రజలు చాలా మంది గుడిలో తలదాచుకున్నారు. హఠాత్తుగా గుడిలోకి నీరు వచ్చి మునిగి పోవడం మొదలు అయింది. ప్రజలు పరుగులు పెట్టి పారిపోవడం మొదలు పెట్టారు. పురోహితుని కూడా వచ్చేయమన్నారు. కానీ ఆయన నేను దేవుడిని వదిలి రాను, నా దేవుడు నా దగ్గరకు వచ్చి రక్షిస్తాడు అని వెళ్ళలేదు. ప్రజలు మాత్రం పారిపోయి సర్కారు చూపించిన ప్రదేశాలలో తలదాచుకున్నారు. పురోహితుడు మాత్రం గుడిని వదిలి బయటకు పోలేదు. వరద నీరు ఉధృతం అయింది అతను పూర్తిగా తడిసిపోయాడు. మరల సహాయం చేయడానికి పడవలో మనుషులు వచ్చి బ్రాహ్మణుడా నువ్వు మునిగిపోతావు, మాతోరా నిన్ను మేము సర్కారు వారి ఆశ్రమానికి తీసుకుని వెళతాము అన్నారు. ససేమీరా నా భగవంతుడు వచ్చి నన్ను రక్షిస్తాడు అని పడవలోను వెళ్ళలేదు. ఇంకా వరద ఉధృతం అయింది, గుడిపైన బ్రాహ్మణుడు కూర్చున్నాడు, వరద ప్రభావం ఎక్కువయింది. బ్రాహ్మణుడు వణికిపోతూ కూర్చున్నాడు. దేవుడా, దేవుడా అంటూ భక్తి గీతాలు పాడుతున్నాడు, ఆయన వద్దకు ఒక హెలికాప్టరు వచ్చి ఆగింది, రండి పూజారి గారు మిమ్మల్ని సురక్షితంగా తీసుకెళతాము అన్నారు. నా దేవుడు వచ్చి నన్ను కాపాడుతాడు, నేను రాను అన్నాడు, వరద ఎక్కువయింది ఇంక ఆగలేక

దేవున్ని తిట్టడం మొదలు పెట్టాడు. నిన్నే నమ్ముకున్నాను నా నమ్మకాన్ని సడలించావు అని తిట్టాడు, అప్పుడు దేవుడు భక్తుని వద్దకు వచ్చి, భక్తుడా నీకు నేను మూడు సార్లు ప్రజలరూపంలో, పడవలోని మనుషుల రూపంలో, హెలికాప్టరులో అవకాశం కల్పించాను కాని నీవు అవకాశం వదులుకుని తిట్టావు. నమ్మిన వారికి ఏదో ఒక రూపంలో సహాయం కలుగుతుంది. మానవ రూపంలో దేవుడు వస్తాడు. వచ్చి అవకాశం కలిగిస్తాడు. ఆయన ఇచ్చిన అవకాశం మనం తీసుకోవాలి. ఎప్పుడేనా అందిన అవకాశం వదులకూడదు. నమ్మిన వారికి అతను ఎప్పుడూ చేయి అందిస్తాడు.

# యముడిశిక్ష

కాత్యయనీ రాజ్యంలో ఒక రాజు ఉండేవారు. అతడు చాలా మంచివాడు. అతనికి బ్రాహ్మలు అంటే మహాయిష్టం. ఎప్పటి కప్పుడే బ్రాహ్మలకి అన్నదానం చేస్తు ఉండేవాడు. ఆ వూరిలో మహా వుంటే రెండు వేల మంది బ్రాహ్మలు వుండేవారు. ఈ సారి కూడా అన్న సంతర్పణ చేద్దామనే ఉద్దేశ్యంతో ఆ వూరి బ్రాహ్మలందరినీ పిలిపించి భోజనాల ఏర్పాటు చేసాడు. వంట వారు వచ్చేరు వంటలకు కావలసిన సరకులు తెప్పించేరు. వంటవారు వంటలు మొదలు పెట్టారు. మహల్‌లో అంత పెద్ద వంటఇల్లు వుండదు కాబట్టి ఆరు బయట వంటలు మొదలు పెట్టారు వంట వారు ఒక పెద్ద గంగాళంలో పాయసం వంటలు మొదలు పెట్టారు. పాయసం వుడుకుతున్నాది, ఆకాశంలో ఒక "గ్రద్ద" ఒక సర్పం ను నోట కరుచుకుని వెళుతోంది. ఆ సర్పం ఆకాశంలోంచే నోటిలోంచి విషం జార్చింది. ఈ విషం ఆకాశంలోంచి పాయసం గిన్నెలో పడ్డాది. పాయసం వుడికింది అందులో విషంవుంది. ఈ సంగతి తననోట్లోంచి విషం పడ్డది అని పాముకి తెలీదు, గ్రద్దకు తెలీదు, వంట వారికి తెలీదు. రాజుగారికి తెలియదు. విషంతో వున్న పాయసం వడ్డన జరిగి, అందరూ తిన్నారు. అందరూ చనిపోయారు. రాజుగారికి చాలా బాధ కలిగింది. విషాహారం ఎలా వచ్చింది వంటవారు మాకుతెలీదు అన్నారు. కానీ విషాహారం పెట్టినవారికి శిక్ష వెయ్యాలి, యముడు ఎవరికి వేస్తారు? అని అనుకుంటున్నాడు. ఆ ప్రక్కనుంచే ఒక ఆడ మనిషి వెళుతోంది, కొంత మంది బ్రాహ్మలు రాజు గారి మహల్ ఎక్కడ అంటే ఆ ఆడ మనిషి అదిగో ఆ కనిపిస్తున్నదే, అటు పోకండి ఈ రాజు విషాహారం పెడతారు, అంది వెంటనే తెలియకుండ ఒకరిని నిందించినందుకు, ఈ ఆడమనిషిని శిక్షిస్తానని యముడు ఆడమనిషికి శిక్ష వేసాడు. చిత్రగుప్తునికి ఆశ్చర్యం కలిగి యమా! ఆవిడకు ఎందుకు వేసారు? అని అడిగేడు. తెలియకుండా యెవరినీ నిందించవద్దు. మనకు ఆ అధికారం లేదు. పరనింద మహాపాపం. అందుకే ఆవిడకు ఆ శిక్ష వేసాను అన్నాడు.

# సమయస్ఫూర్తి

ఒక ఊరిలో ఒకరైతు రామయ్య, వారి కుటుంబ సభ్యులు ఇద్దరు కుమార్తెలు, భార్యతో కలిసి వుండేవాడు. రామయ్య చాలా నిజాయితీ పరుడు, మంచివాడు కాని పంటలు సరిగా చేతికి అందక అప్పులు వడ్డీలకు తీసుకోవలసి వచ్చేది మరీ గడ్డు పరిస్థితి వస్తే తప్ప అప్పు తీసుకునేవాడు కాదు. అతనికి యిద్దరు కుమార్తెలు పెండ్లికి ఎదిగి వచ్చేరు. ఒకసారి ఆ వూరిలో వరదలకు అందరికీ పోయినట్టే అతనికీ పంట నష్టం వచ్చింది. విత్తనాలు కొనడానికి కూడా పైసలు లేవు. అట్టి పరిస్థితిలో, వడ్డీవ్యాపారి, గిరి వద్దకు వడ్డీకి వెళ్ళేడు కానీ అతను హామీ ఇస్తే కానీ డబ్బు అప్పు ఇవ్వనని అన్నాడు. ఎంత ప్రాధేయపడినా లాభం లేకపోయింది. ఇంటికి వచ్చి దిగాలుగా కూర్చుంటే, పెద్ద కూతురు రాణి ఎందుకు? నాన్నా దిగులు పడుతున్నావు అని తండ్రిని ప్రశ్నించింది. అప్పుడు జరిగిన సంగతి చెప్పాడు. మరురోజు రాణి ఆయన వద్దకు అప్పు కోసం వెళితే నువ్వు నన్ను పెళ్ళి చేసుకో, అలా అయితే నేను మీ నాన్నకు అప్పు యిస్తాను అన్నాడు. పెళ్ళిచేసుకోవడం నావల్ల కాదు అంటూ వచ్చేసింది. మరు రోజు గిరి వీరి యింటికి వచ్చేడు. ఒక షరతు మీద అప్పుయిస్తానని అన్నాడు.అతను షరతు ఏ విధంగా పెట్టాడంటే, ఒక డబ్బాలో ఒక తెల్ల రాయి, ఒక నల్ల గులక రాయి వేస్తాను నువ్వు ఆ డబ్బాలో రాయి తీయి. నలుపు తీస్తే మీ నాన్నకు అప్పు ఇస్తాను, తెలుపు తీసావంటే నీవు నన్ను పెళ్ళిచేసుకోవాలి అని షరతు పెట్టాడు. ఆమె సరే అంది. మరు రోజు గిరి వారి ఇంటికి వచ్చి, వారి పోలంలోంచి రెండు రాళ్ళు తీసాడు. రెండూ తెలుపువే, ఈ విషయం రాణి చూసింది, ఏమి తెలియనట్టు గిరి వద్దకు వచ్చి, రాయి తీస్తాను అంది గిరి రాళ్ళు వేసిన డబ్బా ముందర పెట్టాడు. రాణి అమాయకంగా ఒక రాయి తీస్తూ క్రింద జార్చింది. అయ్యో, అయ్యో అంటూ అమాయకంగా

బాధ పడ్డాది. గిరి గాభరాగా ఏమయింది అని అడిగితే రాయి క్రింది పడ్డాది. మిరేం అంటారో అని భయంగా వుంది అంది అప్పుడు గిరి నా డబ్బాలో ఏ రంగు రాయి వుందో చూద్దాం అంటాడు. నలుపు వుంటే తెలుపు తీసినట్టు తెలుపు వుంటే నలుపు తీసినట్టు సరేనా అంటాడు. వాణికి అన్నీ తెలుసు డబ్బాలో రెండు తెల్ల రాళ్ళే వున్నాయి. గిరి చూస్తే తెలుపు రాయివుంది. డబ్బాలోంచి నేను నలుపురాయి తీసాను.మీరు మా నాన్నకు రుణం ఇవ్వాలి. డబ్బాలో తెలుపు రాయి వుంది కనుక నేను మిమ్మన్ని పెళ్ళిచేసుకోవలసిన అవసరం లేదు. సరేనా? అంటూ ఆమె అతి చాతుర్యంతో తండ్రికి రుణం దొరికింది, ఆ పిల్లయిష్టం లేని పెళ్ళి తప్పించుకుంది. తెలివి తేటలుంటే ఏదేనా చమత్కారంగా తప్పించ వచ్చు, సమయస్ఫూర్తి ఉండాలి.

# కళ్ళున్న కబోదులు

కోటిపల్లి ఒక చిన్న గ్రామం. ఆ గ్రామ ప్రజలకి లోక జ్ఞానం అసలు లేదు. ఎదుటి వారి లోటు పాట్లు చూపించడమే  అలావాటు. మనకి అర్థం అవుతోంది ఏమిటి  అంటే వీరికి చదువు సంధ్యలు లేక వివేకం కోల్పోయారని అనిపిస్తుంది. అదే గ్రామంలో సూరయ్య అనే ముసలాయన వుండేవారు ఆయనకు రెండు కళ్ళు కనిపించవు పాపం రోజూ గుడిలోకి వెళ్ళి అక్కడ పూజారిగారి బోధనాలు వినాలనివుండి రోజూ చేతిలో లాంతరు తీసుకుని గుడికి వెళ్ళేవాడు. సాయంత్రం పూట సూరయ్య దినచర్య యింతే. ఆ గ్రామ ప్రజలు సూరయ్యను చూసి ఇతనికి కళ్ళు కనిపించవు కదా? ఇతని చేతిలో లాంతరు ఎందుకు? అనే సందేహం వుండేది.

ఒకరోజు రోజులాగే సాయంత్రం గుడికి లాంతరు తీసుకుని మెల్లిగా కర్ర సాయంతో వెళుతున్నాడు. దారిలో పెంకి పిల్లలు సూరయ్య తాతా..... సూరయ్య తాతా..... నీకు కళ్ళే కనిపించవు కదా? నీకు చేతిలో లాంతరు కావాలా? అని అడిగారు. అప్పుడు సూరయ్య చమత్కారమైన జవాబు యిచ్చేడు. బాబూ లాంతరు నాకు కాదు. మీకు మీరు కుప్పి గంతులు దారిలో వేస్తూ త్రోవలోవున్న మనుషులను చూడరు కదా? నాలాంటి వాళ్ళు అసలు కనిపించరు. మీరు నన్ను తన్నకుండా మీకు త్రోవ చూపడానికి ఈ లాంతరు బాబూ! అర్థం అయింది కదా? అని అడిగేడు. ఆ కొంటె పిల్లలకు మనస్సు చివుక్కుమని సూరయ్యను క్షమాపణ అడిగేరు. బాబూ నన్ను క్షమించమనేకంటే నాలాంటి వారికి చేయూతను ఇచ్చి మంచి పేరు తెచ్చుకోండి అంటూ మెల్లగా గుడికి వెళతాడు.

# చెవిటి కప్ప

ఒక అడవిలో చాలా కప్పలు వుండేవి. ఈ కప్పలు ఆహార నిమిత్తం ఉమ్మడిగా ప్రయాణం చేసేవి. ఈ కప్పలలో ఐకమత్యం బాగా వుండేది రోజూ వారి దిన చర్య మాత్రం ఇదే.

ఒక రోజు ఈ కప్పలన్నీ వర్షంలో ఆనందంగా గెంతుకుంటూ వెళ్తున్నాయి మార్గ మధ్యంలో, అంటే ఈ కప్పలు వెళ్ళే తోవలో పెద్ద గొయ్యి తవ్వి ఉంది. ఈ కప్పలన్నీ ఈ గొయ్యిలో పడితే బయటకు రావడం కష్టమని తమలో తాము చర్చించుకుంటున్నాయి. జాగ్రత్తలు ఒకరితో ఒకరు చెప్పుకుంటున్నాయి. అనుకోకుండా రెండు కప్పలు జారి గోతిలో పడ్డాయి. అవి ఎంత ప్రయత్నం చేసినా కూడా బయటకు రాలేకపోతున్నాయి. ఆ కప్పలు బయటకు వచ్చే ప్రయత్నం చూస్తే ఎంతటి వారికైనా జాలికలుగుతుంది. ఆ రెండు కప్పలు బయటకు రాలేకపోవడం చూసి, గట్టు మీద ఉన్న కప్పలు, మీరు ఎలాగూ రాలేరు, మీరు ఖచ్చితంగా చచ్చిపోతారు. మరి మీ ప్రయత్నం మానండి, అంటూ అరవడం మొదలు పెట్టాయి. అనుకున్నట్టే ఆ రెండు కప్పలలో ఒక కప్ప ప్రాణం పోయింది. రెండవ కప్ప కఠినమైన ప్రయత్నం చేస్తుంది. బయట వున్న కప్పలు నువ్వు చస్తావ్, చస్తావ్ అని అరవడం మొదలు పెట్టాయి. ఆ ఆరుపులతో గొయ్యిలోని కప్ప బయటకు వచ్చేసింది. తనలో తాను చాలా ఆనందపడి గెంతుకుంటూంది. ఆ కప్పను చూసి బయటవున్న కప్పలు నువ్వు చస్తావ్ అని మేము అరిచాము, కానీ నీవు, మా అరుపులు లెక్క చెయ్యక బయటకొచ్చావ్, నీ ధైర్యంకి మేము మెచ్చుకుంటున్నాం. అప్పుడు ఆ కప్ప నాకు చెవుడు మీరు నన్ను ప్రోత్సాహంగా బైటకి రా,రా, అని అరిచేరని అనుకున్నాను మీ ప్రోత్సాహమే నాకు ధైర్యం కలిగి బయటపడాలని చావ కూడదు అని పట్టుదల కలిగింది. నా చెవుడే నన్ను కాపాడింది. మీ అరుపుల

వల్ల నాకు మంచి జరిగింది. మీకు నేను కృతజ్ఞుడను ఎప్పుడేనా, ఎవరైనా ప్రోత్సాహంయిస్తే మనో ధైర్యం కలుగుతుంది. నిరుత్సాహపడుకూడదు. ఎదుటి వారిని ప్రోత్సాహించి వారికి హాని జరగకుండా చూడాలి.

# చావుబ్రతుకులు

అరుంధతీ అనే పట్నంలో వుండే రాజు గారు విక్రమ వర్మ ఇతనికి కొంచెం అహం వుండేది. నా అంతటి వారు లేరు అన్న అభిప్రాయం అరుంధతీ పట్నంలో ఒక మంచి విజ్ఞాని వుండేవారు. అతను ప్రజలకు వున్న సందేహాలు చిటికెలో తీర్చి, సమాధాన పరిచేవారు అతని పేరు ప్రఖ్యాతి వూరు వాడలు పాకిపోయి జనం తమ సందేహాలు పట్టుకుని అతని వద్దకు వెళ్ళి ఆ సందేహ నివృత్తి అయి సంతోషంగా తిరిగి వచ్చేవారు. రాజు విక్రమవర్మకు ఈ విజ్ఞాని మీద అసూయపుట్టి అతనిని తన దర్బారుకు పిలిపించేరు. రాజుగారి ఆజ్ఞ ్ఞపాలన చెయ్యాలి కదా? ఈ విజ్ఞాని రాజు దర్బారుకు వచ్చేడు. రాజు గారు సభలో కూర్చున్నారు. సభాసదుల మధ్యలో ఈయన (విజ్ఞాని) వున్నారు. నేను మిమ్మల్ని ఒకప్రశ్న అడుగుతాను మీరు సరైన జవాబు ఇవ్వాలి, అన్నారు రాజు. సరే ప్రభు అడగండి అని విజ్ఞాని అన్నారు. రాజు గారి చేతిలో ఒక సంచివుంది. ఆ సంచిలోపల ఆయన చెయ్యి పెట్టివుంది. విజ్ఞానిని తికమక పెట్టే ఉద్దేశంతో ప్రశ్నవేసారు. ఈ సంచిలో ఏమిటివుంది? అన్నారు ఒక పక్షి వుంది అన్నారు విజ్ఞాని అయితే ఆ పక్షి బతికివుందా? చనిపోయిందా? అని రాజు అడిగారు విజ్ఞానికి ఈ రాజు వుద్దేశం అర్థం అయింది. విజ్ఞానిని ఓడించాలి. బ్రతికివుంది అంటే చంపుతాడు తన చేతిలోనే వుంది కాబట్టి చంపడం సులభం, చనిపోయింది అంటే బ్రతికివున్న పక్షిని తీస్తాడు. ఎలాగైనా అంటే ఇతనిని ఓడించడం కష్టం అనుకుని చమత్కారంగా జవాబు ఇచ్చాడు. ప్రభూ చావు బ్రతుకులు మీ చేతిలో వుంది అంటాడు. రాజుగారికి తన వుద్దేశం విజ్ఞాని గ్రహించాడని సిగ్గు పడి అతని తెలివి తేటలకు సన్మానం చేసి పంపేడు.

# అతి వాత్సల్యం

జగన్నాథరావుగారు, రఘురామ్‌గారు మంచి స్నేహితులు. వీరు ఇరువురూ ప్రక్క ప్రక్కనే యిళ్ళు కొనుక్కుని సరదాగా వుండేవారు. జగన్నాథరావు బ్యాంకులోను, రఘురామ్ స్కూలు టీచరుగాను ఉద్యోగాలు చేసేవారు, అనారోగ్య కారణం వల్ల జగన్నాథరావు పదవీ విరమణ చేసారు. రఘురామ్ మాత్రం ఇంకా ఉద్యోగంలో ఉన్నారు.

వీరికి పూలమొక్కలు అంటే విపరీతమైన పిచ్చి, బయట వరండాలో పెద్ద పూల కుండీలు తీసుకునివచ్చి దొరికినంత వరకు పూలచెట్లతో వరండాలు నింపేసేవారు. ఇరువురి ఇంట్లోను పూలు పూసాయి. ఆ పూలతో వారి వరండాలు కళ కళలాడేయి.

అయితే జగన్నాథరావుగారు పూలకుండీలలో మంచి ఎరువులు కావలసిన దానికి మించి నీరు పోసేవారు. అందుచే వారి చెట్లు ఆకు పచ్చగా బాగా కొమ్మలు వేసి ఎదిగాయి. రఘురామ్‌గారు వృత్తి రీత్యా పని వల్ల అంత సేవ చెయ్యలేకపోయేవారు. అందుచే ఆయన కుండీలలో మొక్కలు మరీ అంత వికసించి ఉండడంలేదు. అనుకోకుండా ఒక రోజు రాత్రి గాలి వాన వచ్చింది. ఉదయం ఇరువురూ లేచి వారి మొక్కలు చూస్తే జగన్నాథరావుగారి మొక్కలు కొమ్మలు విరిగి మొదళ్ళతో కూడా కొన్ని మొక్కలు వచ్చేసాయి. రఘురామ్‌గారి మొక్కలు మాత్రం చెదరకుండా ఎలా ఉన్న మొక్కలు అలాగే ఉన్నాయి. జగన్నాథరావు గారికి ఆశ్చర్యం కలిగింది. నేను ఇంత సేవ చేసాను. నా మొక్కలు ఎందుకిలా అయ్యాయి అని రఘురామ్‌ని అడిగేరు. రఘురామ్ సమాధానం, జగన్నాథం మీరు చాలా అపురూపంగా పెంచేరు. అదే కారణం వల్ల నాజూకుగా తయారయి, కుండీలలో మట్టి గుల్లగా అయి ఆ గాలికి విరిగిపోయాయి. నా

మొక్కలకి సేవ లేక వ్రేళ్ళు క్రింద వరకూ పాకి నీటి కోసం క్రింది వరకు వ్రెళ్ళి గట్టిపడ్డాయి. అందుచే అవి కదల లేదు. అని జవాబిచ్చేరు. పిల్లలను కూడా మనం అతి నాజూకుగా పెంచితే చీటికి మాటికి అంటే చిన్న విషయానికే కుంచించుకుపోతారు. దేనికైనా మరీ శ్రద్ధ పెట్టకూడదు. జాగ్రత్త అవసరం కానీ మరీ జాగ్రత్తపడకూడదు.

# అసంతృప్తి

కృష్ణనగర్‌లో కాకులెక్కువ. ఆ కాకులు రోజు గుంపులుగా చెరువువద్దకు వెళ్ళి, చెరువులో స్నానం చేస్తున్న హంసల గుంపును చూసేవి. రోజూ కాకుల గుంపు పని రోజూ హంసలను చూసి అసూయపడుతూ ఉండేవి. ఆ గుంపులో ఒక కాకికి చాలా అసూయ కలిగింది. ఆ కాకి స్నానం చేస్తున్న హంస వద్దకు వెళ్ళి, 'హంసా' నిన్ను నేను చూస్తూ ఉంటే నాకు చాలా అసూయ కలుగుతుంది. ఎందుకంటే? నీవు తెల్లగా వెన్నముద్దలా చూడ్డానికి హాయిగా ఉంటావు. నన్ను చూసి నేను ఎంత అసహ్యంగా ఉన్నానో లోకంలో బాగా లేని జన్మ వుంటే 'కాకి' దే, కాకి అంటే అందరు అసహ్యంగా చూస్తారు. నీకు ఈ అందం ఎలా వచ్చిందో చెప్పవా అంటే, హంస అన్నది, నేను ఏం బాగున్నాను? అడవిలోకి వెళ్ళి ఆ నెమలిని చూడు, ఎన్ని రంగులు కలిగి చాలా బాగుంటుంది. నాకు నెమలిని చూస్తే అసూయకలుగుతుంది. నెమలిని చూసి రా, అని హంస కాకిని పంపింది. 'కాకి' నెమలి వద్దకు వెళ్ళి నెమలీ నీకు ఈ అందం ఎక్కడి నుంచి వచ్చిందో చెప్పవా? అంటే నెమలి ఎమన్నాదంటే నా అందం కంటే ఆ చెట్టు మీద ఒక పక్షి ఉంది, ఆ పక్షి ఎన్ని రంగులు కలిగి వుంటుందో భగవంతుడు ఆ పక్షిని ఎంతో అందంగా సృష్టించేడు. ఆ పక్షి వద్దకు వెళ్ళి అడుగు అంటుంది. కాకి ఆ పక్షి (రామచిలుక) వద్దకు వెళ్ళి అందమైన పక్షీ నీకు ఇంత మంచి రూపు యిచ్చిన భగవంతుని మీద కోపం వచ్చింది. నీ రూపు ఎక్కడ నుంచి వచ్చిందో చెప్పవా అని కాకి పక్షిని అడిగింది. అప్పుడు పక్షి చెప్పింది, కాకీ నీలాగ నేను లేనని భాధపడుతున్నాను. నీకు ఉన్న స్వేచ్ఛ నాకు లేదు. నన్ను ఎవరూ చూసినా పంజరంలో బంధిస్తారు. కానీ నీవు ఎక్కడికైనా వెళ్ళగలవు. మనం భగవంతుడు ఇచ్చిన వాటిని సద్వినియోగం చేసుకోవాలి, కాని లేదని బాధపడకూడదు. నీ విలువ నీకు ఉంది. ఎవరు

ఎవరినీ చులకన చేసుకోకూడదు. మనకిదక్కిన దానికి సంతోషించాలి, ఎదుటి వారిని చూసి అసూయ పడి వారిలా లేమే అని బాధ పడకూడదు. అప్పుడే మనకి మానసిక ఆనందం దొరుకుతుంది. ఇదే మనకి ఆత్మతృప్తి నేను ఇలా వున్నానే అని బాధ పడకు.

# కష్టేఫలి

రామచంద్రాపురంలో రామచంద్రరావు అనే జమిందారు ఉండేవాడు. ఆయన చాలా మంచి మనిషి. పరులకు సహాయం చేసే స్వభావంగలవాడు. ఆయనకు కష్టపడి ఫలితం దక్కించుకున్నవారు అంటే చాలా ఇష్టం. రామచంద్రపురం బాగా వృద్ధిలోకి వచ్చిన గ్రామం కాదు. అలా అని చిన్న ఊరు కాదు. చెప్పాలంటే పేదవాని సంఖ్య ఎక్కువ.

ఒక రోజు రామచంద్రరావు, అలా వ్యాహ్యాళికి వెళుతూ అన్ని వీధులూ చూస్తూ నడుస్తున్నారు. అలా నడుస్తూ అన్ని సందులూ బాగున్నాయి కాని మండల వీధుల్లో ఒక సంధు చూసాడు. వింత ఏమిటి అంటే, నడి రోడ్డు మీద ఒక పెద్ద బండ రాయి పెట్టి ఉన్నది. నడవడానికి అసౌకర్యంగా వుంది. తప్పించుకుని నడుస్తున్నారు. కాని బండరాయిని ఒక్కరు కూడా తప్పించలేదు అదీ ఆ మనుషుల బద్ధకానికి కోపం కూడా వచ్చింది. ఆ వీధిలోకి మరల ఆయన సాయంత్రం వచ్చేరు. అలా చూస్తూ నడుస్తున్నారు, రోజులాగే ఆ రోజు కూడా తప్పించుని వెళుతున్నారు. ఇంతలో ఒక పేద రైతు నడుస్తూ ఉంటే కాళ్ళకి అడ్డంగా ఆ రాయి కనిపించి, పెద్దవారు, పిల్లలూ చీకటిలో వస్తే రాయి తగిలి పడితే చాలా కష్టం కలుగుతుంది. ఈ రాయిని తొలగిస్తాను అని అనుకుని వెంటనే ఆ రాయిని కదిపి ఆవల పడవేసాడు. అనుకోకుండా ఆ రాయి తీసిన చోటు చూస్తే కొన్ని బంగారు ముద్రలువున్న చిన్న పెట్టె కనిపించింది. నేను కష్టపడి రాయిని తీసాను అనుకోని శ్రీలక్ష్మి నా వద్దకు వచ్చిందని ఆనందంగా జీవితం గడిపేరు. కష్టపడిన వారికి తప్పక ఫలితం వుంటుంది.

# ధనం విలువ

కోటిపల్లి గ్రామంలో నివాసం ఉండేవారు కొన్ని వేల మందే. వీరు ఇంచు మించుగా కష్టపడి పొలాల్లో పని చేసేవారు. వారి వద్ద ధనం అంత వుండేది కాదు. కాని వారిలో ఐకమత్యం మెండుగా ఉండేది.

కోటిపల్లి గ్రామంలో కనకయ్య పరమ లోభి. ధనం కూడబెట్టి ఒక దానం చెయ్యక, పరులకు సహాయపడక, కూడబెట్టి, ఎవరికీ తెలియని స్థలంలో ఒక గొయ్యితీసి పాతి పెట్టి, ఎవరూ చూడకుండా ఆ ధనం రోజూ చూసుకుంటూ వుండేవాడు. ఈ విషయం ఒక దొంగ కనిపెట్టాడు. ఈ లోభి చూడకుండా దొంగిలించి పారిపోయాడు. రోజూలాగే ఈ లోభి మరల గోతిలోంచి ధనం చూసుకోడానికి వెళ్ళాడు. తీరా చూస్తే అక్కడ గొయ్యి తెరచి ఉంది డబ్బు మూట లేదు. కనకయ్యకు దుఖ:ం ఆగలేదు లబోమని ఏడవడం మొదలుపెట్టాడు. ఇరుగు, పొరుగు వారు కారణం అడిగితే సంగతి చెప్పాడు. అప్పుడు ఇరుగు పొరుగు వారు కనకయ్యను తిట్టి ఎవరికీ ధనం ఉపయోగపడకుండా దాచేవు, ధనం ఎవరికేనా ఏదో ఒక రూపంలో ఉపయోగపడాలి కాని ఒక గోతిలో వుండకూడదు. లక్ష్మికి నీ మీద కోపం వచ్చి, వెళ్ళిపోయింది. అంటూ గోతిలో రెండు పెద్ద రాళ్ళు పెట్టి మూసారు. ఇదే నీ ధనం. గోతిలో ధనం ఉన్నా, రాయి ఉన్నా సమానమే ఎవరికీ ఉపయోగపడనప్పుడు ధనం రాయితో సమానం. ధనం పరులకు ఉపయోగపడాలి. ఏదైనా మంచికి వచ్చే పనులు చేయాలి కానీ దాచకూడదు. అవసరానికి మించిన డబ్బుతో ఏదో ఒక సహాయం చేసి పరులను ఆపదలో ఆదుకోవాలి.

# శాంతం

బుద్ధుడు తన మత ప్రచారకులతోపాటు బిక్షాటనకు వెళుతూ అన్ని ఊర్లు తిరుగుతున్నారు. అతడు తిరుగుతూ తిరుగుతూ మార్గమధ్యంలో చెట్ల క్రింద విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఇదే విధంగా ఆయన రోజూ వెళ్ళినట్లే ఆ రోజు బిక్షాటనకు బాగా దాహం అనిపించి శిష్యునితో త్రాగడానికి నీరు తీసుకుని రా! అని చెప్పాడు. ఆ శిష్యుడు వెంటనే నీటి కోసం చెరువు వద్దకు వెళ్ళేడు, అక్కడ నీరు చాలా బురదగా ఉంది. మరల మరియొక ఒడ్డుకు వెళ్ళారు, అక్కడా నీరు తీసుకోడానికి కడవలతో ఆడవారు వంగి నీరు తీస్తూ ఉంటే ఆ నీరు చెంచలంగా ఉంది తప్ప తేటగా లేదు. శిష్యుడు బుద్ధుని వద్దకు ఖాళీ చేతులతో వచ్చేడు. ఏమి శిష్యా నీరు తేలేదా? అంటే అక్కడ నీరు బాగు లేదు, బురదగా ఉంది అని చెప్పాడు.

మరల మధ్యాహ్నం నీటి కోసం శిష్యుని పంపేరు. శిష్యుడు నీటి కోసం వచ్చి చూసాడు కదా! నీరు నిర్మలంగా ఉంది. కల్మషం లేదు, శిష్యు డు నీరు తెచ్చి బుద్ధునికి ఇచ్చేడు. అప్పుడు గౌతమ బుద్ధుడు నీరు త్రాగి శిష్యునితో అన్నారు, చూసావా? శబ్దాలు, అలికిడీ లేనప్పుడు నీరు నిర్మలంగా వచ్చింది, అలాగే మనసు కూడా అలజడి, కోపం వున్నప్పుడు మనం ఏ పని చేయకుండా శాంతంగా వుండాలి, మనసు శాంతి పొందేక పని సఫలం అవుతుంది.

# కిటికీ

బాలసుబ్రహ్మణ్యం ఉద్యోగ రీత్యా బీహార్‌లో ఉండేవారు. అతను రైల్వేలో జాబ్ చేసేవాడు. అతనికి చిన్నతనం నుంచే అనారోగ్య సమస్యలు వుండేవి. అలా బాధపడుతూనే ఉద్యోగం చేసేవాడు. ఇతను ఉద్యోగంలోంచి రిటైర్‌మెంట్ తీసుకుని తన స్వంత ఊరు వచ్చేసాడు. ఆరోగ్య సమస్యలూ ఎక్కువయి ఊపిరితిత్తుల రోగంగా మార్చింది. చీటికి మాటికి అనారోగ్యంతో హాస్పటల్‌లో చేరేవాడు. ఒకసారి వ్యాధి ముదిరి హాస్పటల్‌లో జాయిన్ అయ్యాడు, బాలసుబ్రహ్మణ్యం ఉన్న రూమ్‌లో నడుంనొప్పి రోగంతో అంటే ఎముకల రోగంతో ఇంకో రోగి ఆ రూములో వుండేవాడు. బాలు వున్న రూముకి ఒక కిటికీ వుండేది, ఆ కిటికీ ప్రక్కనే బాలసుబ్రహ్మణ్యం బెడ్ ఉండేది. ఇతని ఎదురుగుండా వున్న బెడ్‌లో వున్న రోగి పాపం కూర్చోలేడు బాలుని రోజు ఒక గంట కూర్చోబెట్టేవాడు. అతను కిటికీలోంచి బయటకు చూసి రకరకాలుగా బయట దృశ్యాలు చూసి ఇతనికి చెప్పేవాడు. అతను విని, ఆనందించేవాడు. ఒక రోజు హఠాత్తుగా బాలసుబ్రహ్మణ్యం వ్యాధి ఎక్కువై చనిపోయాడు. ఆ బెడ్ ఖాళీగా ఉంది ఎముకల వ్యాధి అతను ఒక రోజు నర్సుతో మేడమ్ నా బెడ్ అటు మార్చరా? నేను కిటికీలోంచి బయట దృశ్యాలు చూస్తాను బాలు గారు రోజు చాలా విషయాలు చెప్పేవారు. నేను కూడా ఆ దృశ్యాలు చూస్తాను అన్నాడు. సిస్టర్ అలాగే అని ఎముకల వ్యాధి అతని బెడ్ మార్చింది, అతను గోడకు దిండుసాయంతో కూర్చుని బయటకు చూసాడు, అతను ఆశ్చర్యంగా చూస్తూ అయ్యో బాలు గారు నన్ను ఉత్సాహంగా ఉంచడానికి ఎన్ని ఆశ్చర్యం కలిగేటట్లు ప్రకృతిని వర్ణించేడు. ఇక్కడ ఏమి లేదు ఒక గోడ ఉన్నది. ఆ గోడను చూస్తూ ఎన్ని సంగతులు చెప్పేవారు. ఈ ఊహా కల్పన అంతా తన కోసం చేసాడు. ఎదుటి వారిని నిరుత్సాహపరచకుండా ప్రోత్సహించాడు. అతని ఊహలకు నమస్కారం. అతని ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ తన మంచం మరల యదా స్థానంకి మార్పించుకున్నాడు.

# మొహరీ

ఆనంద నగరంలో ప్రజలు చాలా ఆనందంగా ఉండేవారు. అక్కడి ప్రజలను ఎవరిని అడిగినా మేము చాలా ఆనందంగా ఉన్నాం అంటారు. ఒక రోజు ఒక ముని ఆ రాజ్యం మీదుగా వెళుతున్నాడు. అతను వెళ్ళే తోవలో అతనికి ఒక బంగారు మొహరీ దొరికింది. "ఆ ముని" ఆ మొహరినీ తీసుకుని ఏమి చేసుకుంటాను, ఎవరేనా యాచకులు కనిపిస్తే ఇస్తాను అనుకుంటాడు. ఒక్కరుకూడా యాచకులు కనిపించలేదు, ఏం చెయ్యాలో తోచక ఆ మొహరి ఎవరికి ఇవ్వాలా అన్న ఆలోచనతో సతమతం అయ్యాడు.

ఈలోగా ఆనందనగరం రాజుకి ప్రక్క రాజ్యం మీద దండెత్తి ఇంకాస్త రాజ్యం సంపాదించాలన్న ఆశపుట్టింది. సైన్యంతో పాటు రాజు బయలుదేరాడు. ఎదురుగా ముని కనిపించాడు. మునికి రాజు నమస్కరించి నన్ను ఆశీర్వదించండి స్వామీ నాకు విజయం కావాలి అని అడిగేడు. రాజా మీ ప్రజలు సుఖంగా ఉన్నారు, మీకు అన్నీ ఉన్నాయి. ఈ బంగారు మొహరీ తీసుకోండి అంటూ రాజు చేతిలో మొహరీ పెట్టాడు. రాజుకి ముని మీద కోపం వచ్చింది. నేను పెద్ద రాజుని నాకు మీరు మొహరీ ఇచ్చేరు, నేను మీకు ఏది కావాలంటే అది ఇస్తాను అని రాజు అంటే శాంతించండి రాజా! మీ రాజ్యంలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారు. నువ్వు ఉన్న దాంతో సంతృప్తి లేక, పొరుగు రాజ్యం మీద యుద్దానికి వెళుతున్నావు, అంటే నీకు ఉన్నది చాలదు. నీకు మొహరీ అవసరం వుంటుంది కదా! అని ఇచ్చాను అన్నారు. అప్పుడు రాజు సిగ్గుపడి మునిని క్షమించమని వెనుకకు తిరిగేడు. ఎట్టి పరిస్థితులలో అయినా వున్నదాంతో తృప్తి పొందాలి. ఎదుటి వారితో మనది పోల్చకూడదు, భగవంతుడు ఇచ్చిన దానితో తృప్తి పొందాలి.

# అహం

పశ్చిమ బెంగాల్‌లో ఒక గ్రామం కృష్ణనగర్. అక్కడ మట్టి బొమ్మలు చేసేవారు చాలా మంది. చాలా మంచి బొమ్మలు అంటే సహజంగా మంచి రంగులు వేసి చూడగానే మనకు నచ్చేటట్లు ఉంటాయి.
కృష్ణనగర్‌లో ఒక బొమ్మలు వేసే కళాకారుడు ఉండేవాడు. అతని పేరు భోలా చాలా బాగా మట్టి బొమ్మలు చేసేవాడు. అతనికి నేను బాగా చేస్తాను అన్న అహంకారం కూడా ఉండేది.

కొన్ని రోజులకి ఇతనికి వయసు వచ్చేసింది, చచ్చిపోతాను అన్న భయం వచ్చింది. అతను ఏంచేసాడంటే, భోలాలాగే ఉన్న పది బొమ్మలు చేసి గదిలో నిలబెట్టాడు. ఇంక చూద్దాం యమ భటులు వచ్చి ఏంచేస్తారో అని మనసులో అనుకున్నాడు, యమ భటులు వచ్చే రోజు వచ్చింది. ఈ భోలా ఏం చేసాడంటే తను కూడా వెళ్ళి తనలాగే ఉన్న బొమ్మల మధ్య నిలబడ్డాడు. భటులకు అనుమానం వచ్చింది, వీటిలో ఎవరిని తీసుకువెళ్ళాలా? అనే సందేహం వచ్చింది. అనవసరంగా ఎవరినీ చంపకూడదు, యముడు చెప్పినవారినే చంపాలి. ఎలాగా? అంటూ వారిలో వారు తర్కించుకున్నారు. ఈ బొమ్మలు బాగానే ఉన్నాయి కాని క్రొద్దిపాటు లోటు ప్రతి బొమ్మలోను ఉంది సుమీ! అంటూ వారిలో వారు అనుకున్నారు, ఈ భోలాకి కోపం తన్నుకుని వచ్చి ఏం లోటు ఏం లోటు చెప్పండి అంటూ ముందుకు వచ్చేడు. ఈ భోలాను వెంటనే భటులు పాశం వేసారు. నువ్వు నీ అహంకారం వల్లనే దొరికిపోయావు అంటూ అతనిని తీసుకెళ్ళారు. ఎంత విద్యావంతుడికైనా అహంభావం ఉండకూడదు, అణుకువ ఉండాలి.

# సోమరితనం

ఒక ఊరిలో ఒక రైతు వుండేవాడు. ఆయన పేరు అంజయ్య, ఈ అంజయ్యకు తన పని తాను చేసుకోడానికి నాన్చుతాడు. మనం ఇతరులకు సహాయం చెయ్యి అంజయ్య అంటే అయ్యోబాబు నాదే నేను చేసుకోలేను అంటాడు. బద్ధకం ముందు పుట్టింది, ఆయన తరువాత పుట్టాడేమో అనిపిస్తుంది. అతనికి మంచి పొలం వుంది. ఈ సంవత్సరం పంట కూడా బాగా వచ్చింది, పంట కూడా కోతకు సిద్ధంగా వుంది. అంజయ్య పొలంలో ఒక పక్షి గూడు కట్టుకుని ఇద్దరు పిల్లలతో వుంటుంది, ఈ పంట కోయిస్తే ఎగిరిపోయి మరో గూడు పెట్టుకోవాలి అని బెంగపడి, పిల్లలతో ఆహారం కోసం వెళుతున్నప్పుడు "పిల్లలూ" పగటి పూట పొలంలో ఏమి మాటలు జరిగాయో విని సాయంత్రం నాకు చెప్పండి అంటుంది, పిల్లలు సరే అంటాయి. ఇరుగు పొరుగు రైతులు అంజయ్యా నీ పంట కోసుకోవా అంటారు, అదేనండీ రేపు రామయ్యగారిని కోయించమని చెప్పాను అంటాడు. సాయంత్రం పక్షి పిల్లలను అడిగింది ఏమిటి సమాచారం అని రామయ్య గారు వస్తారంట, సరే రేపు మనం ఎగర అవసరం లేదు అంటుంది. అంజయ్య నాగయ్యను సహాయం అడిగేడు, ఈ సంగతి తల్లితో పక్షి పిల్లలు చెపుతాయి, మనం రేపూ ఎగరనవసరం లేదు అంటుంది. నాగయ్య కూడా మరు రోజు రాకపోతే అంజయ్యకు కోపం వచ్చి, నేనే రేపు కోసుకుంటాను నాకేంపని రాదా? అని అనుకుంటాడు, మరురోజుకి అంజయ్య పనిముట్లు తయారు చేసుకుంటాడు, సాయంత్రం తల్లి పక్షి పిల్లలని సంగతి ఏమిటంటే ? అమ్మా అతనే స్వయంగా కోసుకుంటారుట, ఎవరూ సహాయం చేయలేదని ఎగిరేడు, అంటాయి. అయితే మనం రేపు ప్రొద్దుటే అతను కోసే ముందే ఎగిరి పోదాం అంటుంది. అంజయ్య స్వంత మనిషి కాబట్టి తన పని తాను చేసుకుంటాడు పరుల మీద ఆధారపడితే ఎప్పటికి ఆ పని జరగదు. బద్ధకించకుండా మన పని మనం చేసుకోవాలి.

# తప్పులు ఎంచటం

బాలు జిల్లా పాఠశాలలో చదువుకునేవాడు. బాలు చాలా మంచి బాలుడు, ఆ ఊరి పిల్లలోకి మంచి బాలుడు అనే పేరు బాలుదే. బాలు బాగా బొమ్మలు గియ్యడం నేర్చుకుని మంచి బొమ్మలు చిత్రించేవాడు. ఒకసారి బాలుకి ఏమనిపించిందంటే మంచి చిత్రం గీసి స్కూలు బోర్డు మీద అంటించాలని ఉద్దేశ్యం కలిగింది, అనుకున్నట్టే మంచి చిత్రం గీసాడు. ఆ చిత్రం బాలుకి బాగా నచ్చింది. మరు రోజు స్కూలుకి వచ్చి, బోర్డుకి క్లిప్‌తో చిత్రం అతికించాడు. చిత్రం క్రింద ఈ విధంగా వ్రాసాడు, "ఈ చిత్రంలో తప్పులు వుంటే ఆ జాగాలో నల్ల చుక్క పెట్టమని వ్రాసాడు. సాయంత్రం స్కూలు గంట కొట్టాక తను చిత్రం పెట్టిన బోర్డు వద్దకు వచ్చి ఎన్ని తప్పులు వున్నాయో చూసాడు, చిత్రం మొత్తం నల్ల చుక్కలే వున్నాయి. బాలుకి చాలా బాధ కలిగింది, తను బాగా వేసాను కదా? చిత్రం ఎవరికీ ఎందుకు నచ్చలేదా? అనుకున్నాడు. అలా బాధపడుతు కూర్చున్నాడు. ఈలోగా బాలు టీచర్ వచ్చి ఎందుకు బాధపడుతున్నావని అడిగింది, చిత్రం సంగతి చెప్పాడు, మరల మరొక చిత్రంవేసి ఈ చిత్రంలోని తప్పుని సరిదిద్దండి అని పెట్టమంది, బాలు అలాగే అని అదే చిత్రం గీసి ఆమె చెప్పినట్లు తప్పులు దిద్దమని అన్నాడు. సాయంత్రం బాలు చిత్రం చూసాడు, ఒక్కరు కూడా ఒక్క తప్పు చూపలేదు. టీచరు బాలుతో అన్నది ఇంకొకరి తప్పు ఎంచడం సులువు, తప్పుని సరిదిద్దడం చాలా కష్టం అని ఆవిడ అన్నది. లోటు చూపమంటే ప్రతీ వారిలోను లోటు ఉంటుంది, అందుకే ఒక్కరూ చిత్రం యొక్కలోటు చూపించలేదు. ఎదుటి మనిషిలోని మచ్చ చూపించడం సులువు. అలాంటి లోట్లు చాలా వున్నాయని ఆలోచించాడు.

# రాజు గారి పరీక్ష

మల్లేశ్వరంలో ఆనంద్ అనే రాజు గారు ఉండేవారు. ఆయనకు ముగ్గురు కుమారులు. ఆయనకు పెద్దకొడుకే కాక ఎవరికి సమర్థత వుంటే వారికే రాజ్యం ఇవ్వాలనే వుద్దేశ్యం వుండేది. ఆయన వృద్ధాప్యం సమీపిస్తోంది. ఏ కుమారున్ని రాజు చెయ్యాలా అనే ఆలోచనతో సతమతం అయ్యారు. ఏ కుమారుడు రాజ్యార్హత కలిగినవాడో అనే కుతూహలంతో పరీక్ష పెట్టాడు, ముగ్గురు కుమారులు రాజు గారి వద్దకు వచ్చేరు. రాజు వారితో ఇలా అన్నారు. అబ్బాయిలు మీ ముగ్గరకు ఒక్కొక్కరికి ఒక గది, ఒక్కొక్క వంద రూపాయలు ఇస్తాను. మీరు మీ వంద రూపాయలతో గదిని నింపాలి, మీ సమర్థత చూసి మీకు రాజ్యం ఇస్తాను అంటాడు. మీరు ఎలా ఖర్చు చేసినా ఫరవాలేదు కాని సామర్థ్యం చూపించాలి అని, వారికి ఒక్కొక్కరికి గది, వంద రూపాయలు ఇచ్చారు. ఇంక మీరు మీ పని మొదలు పెట్టండి అని ఆయన వెళ్ళిపోయారు. పెద్ద కొడుకు వంద రూపాయలతో జూదం ఆడి డబ్బులు గెలిచి, ఆ సొమ్ముతో గది నింపుతాను అని అనుకొని, జూదంలో ఆ డబ్బు పెట్టి ఓడిపోయి ఖాళీ చేతులతో వచ్చేడు. ఇంక రెండో అబ్బాయి బజారులో ఉన్న చెత్త కొని గదినింపి గదికి తాళం వేసాడు. మూడో అబ్బాయి ఇరవై రూపాయలతో ఒక అగ్గిపెట్టె, సాంబ్రాణి కణిక, క్రొవ్వొత్తి కొన్నాడు. రాజు గారి మొదటి కొడుకును పిలిచి బాబూ వంద రూపాయలతో ఏం చేసావు అంటాడు, నాన్న జూదం ఆడి గదినింపాలని జూదం ఆడి ఓడిపోయాను అంటాడు. నువ్వు రాజ్యం కూడా జూదంలో వొడ్డుతావు నువ్వు పనికిరావు అని రెండో కుమారుని వద్దకు వెళ్ళి చిన్నవాడా నువ్వు వందరూపాయలతో ఏంచేసావు అంటాడు, అంటే ఆ గది తలుపులు తీసి చెత్తను చూపించాడు, చెత్తతో ఊపిరాడక ఇతను కూడా సమర్థుడు కాడని అనుకొని ముద్దుల కొడుకు వద్దకు వెళ్ళి బాబూ నువ్వు ఏం

చేసావు అంటాడు, నాన్నా చూడండి అని తలుపు తీసి చూపించేడు, సాంబ్రాణి వాసనతో సువాసనగా మంచి వెలుతురుతో గది అందంగా వుంది. నాన్నా నేను ఇరవై రూపాయలు ఖర్చు చేసాను. నేను ఇరవై రూపాయలతో కొవ్వొత్తి, సాంబ్రాణి కణిక, అగ్గిపెట్టె కొన్నాను. గది అంతా కొవొత్తి వెలుతురుతో, సాంబ్రాణి సువాసనతో నిండివుంది అంటాడు. మిగిలిన ఎనభై రూపాయలు తండ్రికి ఇచ్చాడు. రాజుకి కుమారుని తెలివితేటల మీద నమ్మకం కలిగి అతనిని మనసారా కౌగిలించుకుని రాజ్య భారం ఇచ్చేడు.

# ఆచరణ

ఒక వూరిలో గోపి అనే 10 సంవత్సరముల బాలుడు వుండేవాడు. ఆ అబ్బాయి ఎవరి మాట వినడు, ఎవరి చెప్పిన సంగతి తలకి ఎక్కించుకోడు స్కూలు మాట ఎత్తడు. స్కూలుకి వెళ్ళాలంటే ఆ అబ్బాయికి కడుపు నొప్పి వస్తుంది. స్కూలు బస్సు వెళ్ళిపోయిందా అని అడిగి మంచం దిగుతాడు. ఇలాంటి పరిస్తితులలో వారి తల్లి తండ్రులు ఏమిటి చేస్తే ఈ బాలుడు లొంగుతాడా అని ఆ గ్రామ పెద్ద వద్దకు వెళ్ళి అతని సలహా అడుగుతారు. ఆ గ్రామ పెద్ద నాకు కొంచెం సమయం ఇవ్వండి ఆలోచించి చెపుతాను అన్నాడు. కొన్ని రోజులు గడిచేక ఆ గ్రామ పెద్ద గోపి తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడేరు. మీ అబ్బాయిని నా వద్దకు తీసుకురండి అని చెప్పాడు. సరే అని గోపి తల్లిదండ్రులు ఆ బాలున్ని గ్రామపెద్ద వద్దకు తీసుకుని వచ్చారు.

ఆ గ్రామపెద్ద గోపితో నీకు అల్లరి పెట్టడం సరదా కదా? లేక అది కూడా ఒక నాటకమా? అంటే ఏమోనండి నాకు తెలియదు అంటాడు. అయితే నా మాటవిని దారిలో వున్న ఆ చిన్న మొక్కలు తీసివేయమంటాడు, సునాయాసంగా తీసివేసాడు. మరల వీటి కంటే పెద్దగా వున్నవి, ఆ ప్రక్కనే వున్నాయి వాటిని తియ్యమంటాడు, సునాయాసంగా గోపి తీసివేసాడు. ఈ సారి మరల కొంచెం పెద్దగా వున్నవి మొక్కలు తియ్యమంటాడు, కొంచెం కష్టంగా తీసాడు. ఇప్పుడు బాగా ఎత్తుగా వున్న మొక్కలను చూపించి ఈ మొక్క తియ్యి అంటాడు. అయ్యో ఈ మొక్కను ఎలా తీస్తానండి? ఇది బాగా పెరిగింది, దీనిని గొడ్డలితోనే తియ్యాలి తప్ప చేత్తో తియ్యలేము అంటాడు. ఇప్పుడు గ్రామపెద్ద గోపిని ప్రక్కన కూర్చోపెట్టుకొని "గోపి" నీవు ఇప్పుడు చిన్నవాడవు, నిన్ను మేము సమంగా భోధన చేసి బాగు చెయ్యగలం, ఇలాగే నువ్వు పెద్దవాడివి అయ్యావు అనుకో నువ్వు ఎలా ఆ పెద్ద మొక్కను

వంచలేకపోయావో అట్లాగే నిన్ను మేము బాగుచేయలేము, అందుకే మొక్కగా వున్నప్పుడే విరచగలం ఫ్రానుని విరవలేము. అందుకే గోపీ నువ్వు అమ్మ నాన్న మాట విని వారు చెప్పినట్టు విను అని చెప్పారు. సరేనండి మీరు కథలా చాలా మంచి బోధన చేసారు, మీ మాట ప్రకారం నడుచుకుంటానండీ అని అతనికి వందనం చేసాడు.

# తల్లిదండ్రుల ప్రేమ

పంచ పాండవులు అరణ్యవాసం చేస్తున్నారు. అరణ్యవాస అనుభవాలు వారికి ఎనలేని ఆనందాన్ని కలుగచేస్తున్నాయి. అయ్యో వనవాసం చేస్తున్నాం అనే బాధ వారి ముఖాలలోలేదు. వీరు చాలా ఆనందంగా గడుపుతున్నారు. ఇలా వుండగా ఒకరోజు నకులుడు, సహదేవుడు సాయంత్రవేళ, వన సంచారానికి అలా వెళ్ళారు. వారు వెళ్ళే దారిలో వీరికి ఒక పెద్ద చెరువు , ఆ పెద్ద చెరువు చుట్టూ చిన్న చెరువులూ కనిపించాయి. వీరు ఆ చెరువులను చూస్తూ ఉండగా, ఒక వృద్ధ బ్రాహ్మణుడు ఒక అందమైన తెల్లటి గుర్రాన్ని తీసుకుని వచ్చేడు. ఆ గుర్రం చాలా అందంగా వుంది, నకులసహదేవులకు ఆ గుర్రం మీద మక్కువ కలిగి, ఆ బ్రాహ్మణుని ఆ గుర్రం మాకు ఇవ్వరా? స్వామీ అతివినయంగా, అతిప్రియంగా అడిగేరు, మీరు నేను అడిగే ప్రశ్నకు సమాధానం చెపితే మీకు తెల్ల గుర్రం ఇస్తాను అంటాడు. ఒకేసారి ఇద్దరూ మాకు సాధ్యమైనంత వరకూ సమాధానం చెప్పి, గుర్రం తీసుకుంటాం అన్నారు. అప్పుడు ఆ బ్రాహ్మణుడు నకుల, సహదేవులతో ఆ పెద్ద చెరువు నీటితో చిన్న చెరువు నింపగలం , చిన్న చెరువు నీటితో పెద్ద చెరువు నింపగలమా? ఆని ప్రశ్నించేరు, నకుల, సహదేవులు ఇరువురూ అతని ప్రశ్నకు రకరకాలుగా సమాధానం ఇచ్చేరు, కానీ ఏదీ సరియైన జవాబు కాదని అతను అన్నారు. ఈలోగా అర్జునుడు వీరివద్దకు వచ్చేడు, అర్జునుడు కూడా బ్రాహ్మణుని ప్రశ్నకు జవాబు సరిగా ఇవ్వలేకపోయాడు, తరువాత భీమసేనుడు వచ్చి, సరియైన జవాబు చెప్పలేదు. ఈలోగా "ధర్మరాజు" వీరిని వెతుక్కుంటూ వచ్చేడు. బ్రాహ్మణుడు ధర్మరాజుతో పాండవులలో పెద్దవారు మీరైనా నా ప్రశ్నకు సమాధానం చెప్పండి అని అడిగేరు. ఆయన కూడా చెప్పలేకపోయారు. పాండవులు ఐదుగురూ స్వామీ మీరే జవాబు చెప్పి మాకు ఆ గుర్రం బహుకరించరా? అని వేడుకున్నారు.

అప్పుడు ఆ బ్రాహ్మణుడు నిజమైన సత్యం చెప్పేడు, రాజ కుమారులారా ఆ పెద్ద చెరువు తల్లిదండ్రులు, చిన్న చెరువులు పిల్లలు, ఎంత సేవ చేసినా తల్లిదండ్రుల ముందు పిల్లల ప్రేమ తీర్చలేనిది, అందుచే తల్లిదండ్రుల ప్రేమ దేనితోటి సరితూగదు. పెద్ద చెరువు తల్లిదండ్రులు, చిన్న చెరువులు పిల్లలు. పిల్లలూ మాతృ పితృ దేవతలను పూజించండి. మాతృ పితృ దేవతలను గౌరవంగా చూడండి అని బ్రాహ్మణుని సమాధానం విని పాండవులకు ఆనందం కలిగింది.

# రామ స్తుతి

గోపాల కృష్ణ, విష్ణుప్రియ విజయవాడలో వుండేవారు. విష్ణుప్రియ చాలామంచి ఆవిడ. మరియు సమయం తప్పకుండా శ్రీరాముని ధ్యానం చేసేది. అన్ని సమయాలలో రామనామం ఆవిడ నాలిక మీద వుండేది.

వీరు  అనుకోకుండా అమెరికా వెళ్ళవలసి వచ్చింది, వీరు చాలా సంతోషంగా అమెరికాలో కాలుపెట్టారు. వారికి అక్కడ అంతా క్రొత్తే. క్రొత్తవారితో పరిచయం చేసుకుంటున్నారు. మెల్ల,మెల్లగా విష్ణుప్రియ గోపాల కృష్ణ దంపతులు అక్కడ అలవాటు పడుతున్నారు.

కొన్ని రోజుల తరువాత విష్ణుప్రియ కూడా వుద్యోగంలో చేరింది. రోజూ కారులో వెళ్ళి, కారులోనే వచ్చేది. ఒక రోజు ఆమెకి అనుకోకుండా ఆఫీసులో ఆలస్యం అయింది. అమెరికాలో కొద్దిగా చీకటి పడింది అంటే దోపిడి వారి భయం ఉంటుంది. భర్తకు కూడా ఫోనులో ఆలస్యం అయింది అని చెప్పింది, "విష్ణుప్రియ" రోజువారి కార్యక్రమం ఈ దారిలో దోపిడి దొంగలు గమనిస్తున్నారు. ఆమె ఆఫీసు దాటి సగం దూరం వచ్చింది. ఆమె మనసులో "రామ రక్షాస్తోత్రం" చదువుకుంటూ కారు నడుపుతోంది. ఆమె కారుకి అడ్డంగా దొంగల కారు ఆగివుంది. ఆమె భయంతో కారు ఆపి రామరక్షా స్తోత్రం చదువుకుంటూ నిలబడ్డది. ఆ దొంగలకి ఆమె కారుకి ఇరువైపుల మంచి అందమైన గన్‌లు పట్టుకుని ఇద్దరు పోలీసులు (గన్‌మేన్‌లు) కనిపించారు. ఆ దొంగలు పారిపోయారు.

మరు రోజు ఉదయం ఆమె కారు అటు వైపునుంచే వెళుతోంది. ఈ దొంగలు ఆమె వద్దకు వచ్చి, మేడమ్ అంటూ కారు ఆపించి, నిన్న మీకు మీ కారు మీదా,  అటాక్ చేస్తామని తెలుసా, అందమైన ఇద్దరు పోలీసులు గన్‌లు పట్టుకుని కారుకి ఇరువైపులా నిలబడి మీకు రక్షణ కల్పించేరు. మేము వారిని

చూసి పారిపోయాము అన్నారు. ఆమె ఆశ్చర్యంగా నేను ఎవరినీ పిలవలేదు, నాకు ఆ పోలీసుల గురించి తెలీదు, అంటూ మనసులో ఆ రామ లక్ష్మణులను తలచుకుని, శ్రీరామా, లక్ష్మణా అంటూ మీరు పోలీసుల రూపంలో ఆదుకున్నారా? అంటూ వారికి నమస్కరిస్తూ ప్రార్థించింది. ఆమె చదివిన రామరక్షా స్తోత్రం ఆమెను కాపాడింది. భగవంతుని నమ్ముకుంటే మన నమ్మకాన్ని వమ్ము చెయ్యడు. ఏదో ఒక రూపంలో ఆదుకుంటాడు.

శ్రీరామ శరణం మమ:ం

# సూరదాసు

సూరదాసు కృష్ణ భక్తుడు. సూరదాసు 14వ శతాబ్దంలో కృష్ణుని మీద భక్తి గీతాలు చాలా వ్రాసాడు. సూరదాసుకి ఆధ్యాత్మికం మీద మనసుని మళ్ళించాలని చాలా కోరిక ఉండేది. ఇతనికి చాలా కోపం ఎక్కువ. చీటికి మాటికి కోపం తెచ్చుకునేవాడు.

సూరదాసు గురువును వెతుక్కుని గురు సాన్నిధ్యంలో ఆధ్యాత్మికం నేర్చుకోవాలని గురువును వెతుక్కున్నారు. గురువు వద్దకు వెళ్ళి తనికి భక్తి మార్గంలో పడే మార్గం చూపించమని కోరాడు. గురువు గారికి ఇతనికి కోపం చాలా వుందని అర్థం అయ్యింది. నీకు కోపం ఎక్కువ నీవు ఇంటికి వెళ్ళి ఆగకుండా ఒక నెల రోజులు భగవత్ నామమే జపించు. ఇంకే విషయం తలచుకోకు అన్నారు. అలాగే అని ఇంటికి వచ్చి ఒక నెల రోజులు ఆగకుండా "నామ మంత్రం" జపించి, గురువు వద్దకు బాగా తయారయి మంచి వస్త్రాలు కట్టుకుని బయలుదేరారు. దారిలో వీధులు తుడిచేవారు అతని వస్త్రాల పై బురద పోసారు, బాగా వారిని తిట్టి కోపంగా ఇంటికి వచ్చి మరల బట్టలు మార్చుకుని గురువు వద్దకు వెళ్ళారు. గురువు గారు మరల ఒక నెల జపించమన్నారు, మరలా "నామం" జపించి ముందరలాగే తయారు అయి బయటకు వచ్చేసరికి మరల వీధులు తుడిచేవారు బురద పోసారు, వారిపై కోపగించుకుని మరల ఇంటి వద్ద వస్త్రాలు మార్చుకుని గురువు వద్దకు వెళ్ళేరు, గురువు గారు తిరిగి సూరదాసుని ముందరలాగే నెలపాటు మంత్రం జపించమన్నారు. ఆయన అలాగే చేసి మరల బయలుదేరారు, బురద దుస్తులపై పడ్డాది కాని ఆ బురద దుస్తులను కూడా చూడకుండా నామమంత్రం జపిస్తూ గురువు వద్దకు వచ్చేరు. అప్పుడు ఇతనికి పూర్తిగా కోపం తగ్గిందని గురువు గ్రహించి, అతనికి ఆధ్యాత్మిక విద్య నేర్పించడానికి అంగీకరించారు. అతి త్వరలోనే అతను శ్రీకృష్ణ భక్తుడయి అనేక గీతాలు శ్రీకృష్ణునిపై పాడేరు.

# ఉపాధి

చంద్రగిరిలో ముగ్గురు ధనవంతులు ఉండేవారు. వీరు ఇతరులకు సహాయం చేయాలి మనకు భగవంతుడు ఇచ్చిన దానిలో పరులకు అంటే అవసరం అయినవారికి సహాయం చేయాలని వారి ఉద్దేశ్యం.

ఈ చంద్రగిరి పట్టణం కాదు, పల్లె కాదు, జనాభా తక్కువగానే వుండేది. ఒకరోజు ఈ ధనవంతులకు వ్యాపార నిమిత్తం మరొక పట్టణానికి పోవాలని ఆలోచన వచ్చింది ముగ్గురు కలిసి వెళదామని నిర్ణయించుకున్నారు. ఈ వ్యాపారంలో వుంటూనే వీరికి మంచి స్నేహం అభివృద్ధిచెంది, మంచి ఉన్నతిలోకి వచ్చేరు.

వీరు ముగ్గురు ధనవంతులూ కష్ట-సుఖాలు మాట్లాడుకుంటూ బయలుదేరేరు. మార్గ మధ్యంలో వీరికి ఒక చాలా పేద గ్రామం దాటుకుంటూ వెళ్ళవలసి వచ్చింది. ఆ గ్రామం చాలా పాడుబడిపోయింది. వీరు అతి దీనస్థితిలో వున్నారు. వారిని చూసి ఈ ధనవంతులకు జాలి కలిగి ఏదైనా సహాయం చేద్దామని ఆ గ్రమంలో ఆగిపోయారు. మొదటి ధనవంతుడు తన దగ్గర ఉన్న ధనంతో వారి అందరికీ తను ఇవ్వగలిగినంత ధనం సహాయం చేసాడు, రెండవ అతను ఆ గ్రామస్థులకు కావలసిన తిండి సామాగ్రి, బట్టలు, మందులు మొదలగు వస్తువులు ఇచ్చేరు, మూడవ ధనవంతుడు ఏమీ ఇవ్వలేదు. వీరు తిరుగు ప్రయాణం కట్టేరు. మొదటి ధనవంతుడు, రెండవ ఆయనతో చూడు ఇతనికి మనకంటే ఎక్కువ ధనం ఉన్నది, కాని ఒక్కపైసా కూడా దానం చెయ్యలేదు. ఎంత కక్కుర్తివాడో చూడండి. మనం పట్టుకుపోతామా, అని ఒకరితో ఒకరు అనుకున్నారు. వీరు ఇలా అనుకుంటూ ప్రయాణం చేస్తున్నారు. మూడవ ఆయన మరల బండి మీద వెనక్కి వస్తూ కనిపించాడు. ఏమిటి మీరు మరల వెనక్కి

వస్తున్నారు? అని ప్రశ్నించారు. చూడండి నాతో రండి చూద్దురుగాని వింత అని వారిని కూడా వెనక్కు తీసుకుని వచ్చేడు.

బండిలో ఉన్న సామాను దింపించేడు, కుట్టు మిషన్లు, టేబుల్స్, కుర్చీలు, విత్తనాలు, వారి వ్యాపారం చేసుకునే వస్తువులు అన్నీ తీసుకొొచ్చి అక్కడి వారికి పంచి, వీటితో పనులు చేసుకోండి, మీకు కావలసిన మదుపు ఇస్తాను అని కొంత ధనం కూడా ఆ గ్రామస్తులకు ఇచ్చి, వారికి చెప్పేరు. మీరు వీటితో కావలసిన వృత్తులు చేసుకోండి అవసరం అయితే మేము కూడా సహాయం చేస్తాము, అని వారికి ఉపాధి కల్పించి తిరుగు ప్రయాణం అయ్యారు.

# ప్రతిబింబం

అలజంగి గ్రామంలో అంజయ్యు అనే ఆయన ఉండేవాడు. ఆయనకి అసలు యే పనిలేక సమయం గడిచేది కాదు. పోని పని చేద్దామంటే శరీరంలో శక్తి లేదు. ఎంతసేపూ పదిసంవత్సరముల మనుమడితో కాలంగడిపేవాడు. సాయంత్రం అయ్యేసరికి ఆరుబయట పెద్ద బండరాయి వుండేది. ఆ బండరాయి మీద ఆయన మనమడితో కూర్కునేవాడు. ఈ రకంగా రోజులు గడిపేవాడు. రోజూ బయట కూర్చున్నప్పుడు ఊరిలోకి ఎవరి ఇంటికేనా చుట్టాలు వచ్చినా, స్నేహితులు వచ్చినా వారితో కాసేపు పలకరింపులు చేసి వారిని వదిలేవాడుకాదు, అలాగే ఆ రోజు కూడా వూరిలోకి ఎవరో మనుషులు వచ్చేరు వారితో మాటలు గడిపేడు, వారినిసంగతులు అడిగేడు. వారు చెప్పిన సంగతులు ఏంటంటే ఈ ఊరిలో ఎవరిని చూసినా వారు అసలు మంచివారు కానట్లున్నారు అని అంజయ్యతో అన్నారు. అలాగా అయితే నాకు కూడా ఎవరూ నచ్చలేదు అన్నాడు. ఓహో మీకు నాలాగే నచ్చలేదనిపించింది అని అన్నాడు. ఈ తాతగారి మాటలు మనుమడు పొల్లుపోకుండా విన్నాడు. మరు రోజు మరల ఇలాగే వెళ్ళి తాతమనుమడు కూర్చున్నారు. ఎవరింట్లోకో చుట్టాలు వచ్చేరు. వారితో కబుర్లు చెప్పేరు. నిన్నటిలాగే ఈ వూర్లో మనుషులు చాలా మంచివారండీ అన్నారు, అలాగా? నాకు అలాగే అనిపిస్తోంది, చాలా రోజులబట్టి వున్నాను, కాని ఒక్కరూ చెడ్డవాళ్ళు కనిపించలేదు అంటాడు తాత. తాతా తాతా అని మనుమడు పిలిచి, నీవు అబద్ధాలు ఎందుకు చెప్పావు, నిన్న వారితో అన్నావు చెడ్డవారని, ఈ రోజు వీరితో మంచివారని అన్నావు, ఎందుకు అలా అన్నావు అంటే వారికి లోకం ఎలా కనిపించిందో అలాగే వారితో ప్రవర్తించేను వారికి నేను ప్రతిబింబలాగ పనిచేసాను నాయనా! అంటాడు.

# మనసు

ఒక స్వామీజీ శిష్యులతో కలసి వుండేవారు. వారు వారి యొక్క ఉపన్యాసాల కోసం అలా వూరు వూరులూ తిరిగేవారు. ఎక్కడేనా కోవెలలో, ఆశ్రమవాటికలో అక్కడి వారు పిలిస్తే వీరు వీరి వేదాంత భాష్యం చేసేవారు. ఇలా వారి రోజు కార్యక్రమం జరిగేది. ఒకరోజు స్వామీజీ వారి శిష్యులతో ఒక వాడలో ప్రవేశించారు. ఆ వాడలో నలుగురు మనుషులు కోపంగా అరుచుకుంటున్నారు, వీరి కోపంగా మాట్లాడుకునే విధానం చూసి స్వామీజీ శిష్యులతో అన్నారు, వీరు ఇంత దగ్గరగా వుండి ప్రక్క ప్రక్కనే వున్నారు కదా? కొంచెం మెల్లిగా మాట్లాడుకోవచ్చు కదా? కోపంగా వున్నప్పుడు అంత జోరుగా మాట్లాడాలా? అని నవ్వుతు శిష్యులను అడిగేరు. వారు వుద్రేకంలో ఉన్నారు కదా? అందుకే అలా అరుస్తూ గట్టిగా మాట్లాడుతున్నారు, అని ఒక శిష్యుని జవాబు వచ్చింది మిగతా వారు కూడా ఇలాగే ఏదో సమాధానం చెప్పేరు. అప్పుడు స్వామీజీ అన్నారు, ఇదేం కాదు కోపంగా వున్నపుడు మనసులు దూరం అయి అలా జోరుగా మాట్లాడుతున్నారు అదే ఒకరి మీద ఒకరికి అన్యోన్యం కలిగితే మెల్లిగా మాట్లాడుతారు. ఇంకా ప్రేమ కలిగిందంటే ఇంకా అభిమానంగా స్వరం తగ్గించి మాట్లాడుతారు. ఇంకా మనసు దగ్గర అయితే చెవిలో గుసగుసలు ఆడుకుంటారు. మనసు దగ్గర అయితే ఎలా వుంటుందో చూసారు కదా! కోపం తగ్గించుకుని మనసులు దగ్గర చేసుకోండి అని స్వామీజీ అన్నారు. స్వామి జవాబుకి శిష్యులు ఆనందించేరు.

# సమస్య

హిమాలయల్లో భైరవ్ అనే ముని వుండేవారు. ఆయన ఎప్పుడూ తపస్సు చేసుకుంటూ వుండేవాడు అతను చేసే తపస్సుకి అతనికి చాలా శక్తి వచ్చింది. ఆ తపశ్శక్తి వల్ల అతను ఏది అంటే అది జరిగేది. భైరవ ముని మధ్యమధ్య క్రిందికి వచ్చి, వెళుతూ వుండేవారు. అతను ఏది అంటే అది జరుగుతుంది అన్న సంగతి ప్రజలకు తెలిసి చాలా మంది వచ్చి, తమ సమస్యలు అతనికి తెలిపి, సేదతీరేవారు. ఈ సారి కూడా ఆయన హిమాలయాల్లోంచి క్రిందకి వచ్చేరు. 'భైరవముని' వచ్చేరన్న వార్త ప్రజలలోకి తెలిసి ప్రజలు ఈయన వద్దకు వచ్చేరు. వారిలో ఒక ఐదుగురు మనుషులు తమ సమస్యలు తీసుకుని మునివద్దకు వచ్చి, నేను ముందు అతనిని కలియాలి, నా సమస్య పెద్దది అంటే నా సమస్య పెద్దది అని వాదులాడుకుంటున్నారు అప్పుడు ముని అన్నారు కదా? మీరు కాసేపు వూరుకోండి అని మీరు మీ మీ సమస్యలు కాగితం మీద వ్రాసి నా బిక్షాపాత్రలో వెయ్యండి అన్నారు, వీరు అలాగే అని బిక్షాపాత్రలో వేసారు. అప్పుడు ముని వారితో అన్నారు కదా? మీరందరు వాటిలోంచి ఒక్కొక్కరు వేరే వారి కాగితం తీసుకుని చదవండి అన్నారు. అప్పుడు వారు వారి కాగితం కాక వేరే కాగితం తీసి చదివారు ఒకరి సమస్య ఒకరికి పెద్దదిగా కనిపించి, అమ్మో నా సమస్యకంటే ఇతరుల సమస్య పెద్దది అని అనుకొన్నారు. ఈ సారి మీ సమస్య మీరు చదువుకోండి అన్నారు ముని, అని చూసారా మన సమస్య కంటే ఇతరుల సమస్య పెద్దదిగా వుంది కదూ! అందుచే సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా వుండి ఎదురుకోవాలి, కాని బాధపడకూడదు ఇతరులతో పోల్చుతే మన సమస్య ఏంకాదు.

# మార్గం

అనంతపురంలో చిదానందం అనే తెలివైన పెద్దమనిషి వుండేవారు. అతను చూడ్డానికి చాలా అందమైనవాడు ఇలా అందమే కాదు, అతనికి అతను చేసుకున్న పుణ్యకర్మల వల్ల అందంతోపాటు మంచి గుణం తెలివితేటలు అన్నీవచ్చేయి. వూర్లో ప్రజలు అతనిని చూసి అతను ఏవిధంగా చెప్పినా అదే విధం ఆచరించేవారు. అనంతపురంలోనే గుణశర్మ అనే బ్రాహ్మణుడుండేవాడు. అతనికి ఒక్కడే కొడుకు, బుద్ధిమంతుడు. అతనిలో వున్న గుణం ఏమిటంటే రోజూ విపరీతంగా తీపి తినేవాడు. ఎవరు చెప్పినా వినేవాడు కాదు, తల్లిదండ్రులతోపాటు ఇరుగు పొరుగువారు నచ్చచెప్పేవారు, కాని వారి మాట వినేవాడు కాదు. ఇంక ఏదీ తినకుండా తీపి తినేవాడు. ఒకరోజు వారు ఈ అబ్బాయిని తీసుకుని చిదానంద ఇంటికి వెళ్ళి బాబుగారు బా అబ్బాయి చాలా తీపి తింటాడు. మీరు అతనికి బోధపరిచి తీపి తినకుండా చెయ్యగలరు, దయచేసి మా అబ్బాయి కి నచ్చచెప్పండి అని అన్నారు. సరే ఒక నెల రోజులు తరువాత మీరు మీ అబ్బాయిని తీసుకురండి అని గుణ శర్మకి చెప్పి ఆయన పంపేరు. అబ్బాయి తల్లిదండ్రులు నెల ఎందుకు అడిగేరు, ఇప్పుడే చెప్పవచ్చు కదా ? అని అనుకుంటూ ఇంటికి వచ్చేరు. నెల గడువు ముగియగానే మరల గుణశర్మ దంపతులు అబ్బాయితో వెళ్ళేరు. మీరు బయట ఉండండి అని పిల్లవాడిని తీసుకుని లోపలకి వెళ్ళి బోధించేరు. అబ్బాయి ఇంక తగు మాత్రం తీపి తింటాడు, నేను చెప్పా అన్నారు. అప్పుడు గుణశర్మ నమస్కరిస్తూ బాబూ మీరు ఈ సంగతి చెప్పడానికి ఒక నెల సమయం అడిగేరు, కారణం చెపుతారా? అంటే గుణశర్మగారూ నేను కూడా విపరీతంగా తీపి తింటూ మీవాడికి చెప్పాలి కదా? అందుకే ఒక నెల అడిగేను అని అతను జవాబు ఇచ్చాడు, అతను చెప్పిన దానికి వారు సంతోషంగా ఇంటికి వెళ్ళేరు. బాబు కూడా తీపి మానేసేడు. తను ముందు ఆచరించ పరులకు చెప్పాలి.

# నమ్మకం

కళింగ దేశం రాజు సింహబలుడు. ఆయన చాలా తెలివితేటలతో రాజ్యపాలన చేసేవాడు. ఆయనకు చాలా తక్కువ సైన్యం వుండేది. చిన్న సైన్యం అయినా వారు చాకచక్యంగా వుండేవారు. సైనికులు తమపై నమ్మకం కలిగి చాలా తెలివితేటలుగా వుండేవారు. రాజుగారికి, సేనానాయకునికి కూడా వీరి పై బలమైన నమ్మకం వుండేది. ఇది ఇలా సాగుతూ వుండగా ప్రక్కదేశం రాజు వీరిపై దండయాత్ర చేస్తాడనే పుకారు వచ్చింది. అది పుకారు కాదు నిజమే. ప్రక్కదేశ రాజు వీరిపై యుద్ధానికి వచ్చేరు. ఈ ప్రక్కదేశ సైన్యం చాలా పెద్దది. సింహబలుని సైన్యంకి నాలుగు రెట్లు ఎక్కువ వుండేది. సింహబలుని సైన్యంకి మనసులో దుర్భలత వచ్చి, తమ సైన్యాధికారితో అధైర్యమాటలాడేరు. సైన్యాధికారి రాజుగారికి వీరి బలహీనత చెప్పేరు సరే నేను రేపు చూస్తాను. రేపు ఊరు చివర గుడి వద్దకు మీరు సైన్యంతో రండి. ఆ గుడి వద్ద కలుస్తాను అన్నారు, అలాగే మరు రోజు రాజుగారు సైనికులను వారి అధికారిని కలిసేరు. రాజుగారు వీరికి ఒక నాణెం చూపించి, ఈ నాణెం ఇక్కడి నుంచి గుడిలోకి విసురుతాను, బొమ్మ పడితే గెలుపు మనది, బొరుసు పడితే మనం ఓడ్డం ఖాయం అని ఆ నాణెం విసిరేరు, బొమ్మ పడ్డాది అనే కేకలతో విజయం మనది అనుకుంటూ యుద్ధానికి బయలుదేరారు, ఓడిపోకుండా ఆత్మస్థైర్యంతో వారి రాజ్యం వచ్చేరు. అక్కడ గెలుచుకున్నామనే ఆనందంతో పండగ చేసుకున్నారు. ఆ సమయంలో సైన్యాధికారి రాజుగారితో రాజా ఆ దేవుని దయ వల్ల విజయం సంపాదించి మన రాజ్యం దక్కించుకున్నాం అంటే, అప్పుడు రాజు సైన్యాధికారితో మనం వేసిన నాణెం రెండు ప్రక్కలా బొమ్మలున్నాయి. సైన్నికులకి ఆత్మబలం తెవడానికి నేనే అలా చేసాను. వారు

ఆత్మస్థైర్యంతో విజయం దక్కించుకున్నారు. నేనే ఆ ఉపాయం ఆలోచించా అని, ఏదేనా ఓడవచ్చు కాని మనోబలం కాపాడుకోవాలి అదే విజయం తెస్తుంది అని రాజు అన్నారు. రాజు మాటలకు అతను సంతోషించేరు.

# మనసే సాక్షి

శ్రీరామ కృష్ణ రోజూ తన శిష్యులను కూర్చోపెట్టుకొని సాయంత్రం ఏదో ఒక విషయం మీద చర్చించి, వారిని తిరుగు ప్రశ్నలు వేసి వారిని వుల్లాస పరిచేవారు. ఒక రోజు రామకృష్ణ శిష్యులతో గడిపేటప్పుడు వారికి ఒక పని అప్పచెప్పేరు. ఆ పని ఏమిటంటే వారి ఇండ్లలోంచి ఎవరూ చూడకుండా ఒక పిడికెడు బియ్యం తెమ్మని అన్నారు. వారు అలాగే రేపు తీసుకు వస్తాము అని వారి ఇండ్లకు వెళ్ళిపోయారు. మరు రోజు వారి యింట్లో వారు ఎవరూ చూడకుండా అందరూ ఒక పిడికెడు బియ్యం తెచ్చి, గురువుగారికి సమర్పించేవారు, అందరూ యిచ్చారు, కాని వారిలో ఒక శిష్యుడు తేలేదని చెప్పేడు. నువ్వు ఒక పిడికెడు బియ్యం ఎవరూ చూడకుండా తేలేవా? అని ఆ శిష్యుని పరమహంస అన్నారు. గురూజీ నేను తీసుకుని వద్దామని బియ్యం పోసే డబ్బా వద్దకు వెళ్ళేను ఎవరూ చూడలేదు కదా? అని ఆ బియ్యంలో చెయ్యి పెట్టేసరికి ఎవరూ చూడలేదా? నేను చూస్తున్నాను కదా? నా ఆత్మ చూస్తుంది కదా? అనిపించి మరి బియ్యం ముట్టుకోలేదు. ఏ పని చేసినా మన ఆత్మ మనకి సాక్షి, మనకి మనమే సాక్షి, అని బియ్యం తేలేదు అని అంటాడు. అప్పుడు రామకృష్ణ పరమహంస శిష్యులతో అంటారు, మంచి చేసినా, చెడు చూసినా మన ఆత్మ మనకు సాక్ష్యం. అందుచే ఆలోచించి ఏ పనైనా చెయ్యాలి. రామ కృష్ణ పరమహంస ఆ అబ్బాయిని మెచ్చుకుంటారు. ఆ అబ్బాయియే వివేకానందుడు.

# ఆప్యాయత

స్వామి వివేకానందుడు దేశ పర్యాటన చేస్తున్నారు. ఒక రోజు అతను పర్యాటన చేస్తున్నపుడు ఒక గ్రామంలో విశ్రాంతి కోసం ఆగేరు. ఆ ఊరి ప్రజలు అతని వద్దకు వచ్చి సలహాల కోసం ఉదయం నుంచి దర్శించి అతని సలహాలు తీసుకుని తిరిగి వెళ్ళిపోతున్నారు. ఈ ప్రజలు గుంపులుగా రెండు రోజులు రాకపోకలు జరిపేరు. అంటే రెండు పగళ్ళు, రెండు రాత్రిళ్ళు నిర్విరామంగా వీరికి ఆశీస్సులు ఇచ్చి. వారికి సలహాలు ఇచ్చేరు. రెండు రోజులు ప్రజలు అందరూ వెళ్ళిపోయారు, ఆఖరున ఒక చెప్పులు కుట్టుకునే ఆయన అక్కడ నిలబడి ఈ జనాలను చూస్తున్నాడు. అతను చాలా దూరంగా నిలబడి వున్నాడు. అతనిని చూసి వివేకానందుడు రా బాబూ నువ్వు నన్ను యేమి అడగలేదు, అలా నిలబడి వున్నావు, నీకు ఏమైనా సందేహాలు వున్నాయా? వుంటే అడుగు అంటే ఆ చెప్పులు కుట్టే అతను నేను అంటరానివాడను, మీరు రెండు రోజులు నిర్విరామంగా ప్రజలకు ఆశీస్సులు, సలహాలు ఇచ్చేరు, మీరు నీరు, భోజనం, ఫలాలు ఏమి తీసుకోగా నేను చూడలేదు. మీకు నేను ఏమైనా ఇద్దామంటే నేను అంటరానివాడినిన ప్రజలు కొడతారు. స్వామీ మీకు నేను ఏమి ఇవ్వగలను అన్నాడు. నా భార్య చేత వండించి పెట్టమంటే పెడతాను అన్నాడు. ఆ మాట విని వివేకానందుడు నువ్వు మీ ఇంట్లో వండించితే నేను తప్పక తింటాను అన్నాడు. అలాగే అంటూ పరుగుల మీద యింటికి వెళ్ళి భార్య చేత వండించి, ప్రేమగా తెచ్చి పెట్టాడు వూరి ప్రజలు చెప్పులు కుట్టుకునే అతని చేతి భోజనం తినడం చూసి అతనిని కొట్టడం మొదలు పెట్టారు. అప్పుడు ప్రజలను చెప్పులు కుట్టే ఆయనను కొట్టకుండా ఆపి, మీరు కొట్టడానికి అనర్హులు, నేను రెండు రోజులు నిరాహారంగా గడిపేను మీరు ఎవరూ గ్రహించలేదు. ఈతను గ్రహించి నా ఆకలి తీర్చాడు. జాతి కాదు ధర్మం, ప్రేమ ముఖ్యం అన్ని జాతుల వద్ద

భోజనం తినవచ్చు అతని ప్రేమ ముఖ్యం కాని జాతి కాదు అని గ్రహించి ప్రతి వారిని అర్థం చేసుకోండి అని ప్రజలకు వివేకానందుడు బోధన చేసారు.

# చిలుక నటన

కృష్ణపురం అగ్రహారంలోకి ఒక తపస్వి తన తపస్సు అయిన తరువాత ఆ అగ్రహారంలోకి ప్రవేశించాడు. ఇతను ప్రజలకు సలహాలు ఇచ్చేవారు. వూరి ప్రజలు అందరూ ఆయన వద్దకు వెళ్ళి సందేహాలు చెప్పి సలహాలు తీసుకునేవారు. రోజూ ఆ వూరిలో ఇలాగే జరిగి ఆ తపస్వి చెప్పినట్లు చేస్తే మనకి సుఖం తప్ప కష్టం వుండదు అని ఆ అగ్రహారం ప్రజలు చెప్పుకునేవారు. ఆ వూరిలో రామయ్య అనే ఆయన వుండేవాడు, అతని వద్ద పంజరంలో రామచిలుక వుండేది. రామయ్య కూడా తపస్వి వద్దకు వెళ్ళి తన సందేహం చెప్పి, సలహా తీసుకోవాలి అని అనుకుని ప్రయాణం అయ్యాడు, అతను చిలుకతో చెప్పేడు, చిలుకా, నేను తపస్వి వద్దకు వెళ్ళి వస్తాను నువ్వు జాగ్రత్తగా పంజరంలో వుండి నీకు ఇచ్చిన జామపండు తిను అంటాడు. ఆ చిలుక సరే అని స్వామీ నా సందేశం చెప్పరా? నాకు ఎప్పుడు ముక్తో అడగండి అంటుంది. సరే అడుగుతానని రామయ్య బయలుదేరి, తపస్వి వద్ద తన సలహా తీసుకుని చిలుక చెప్పినట్లు మా చిలుక మిమ్మల్ని అడిగింది తనకి ముక్తి ఎప్పుడు అన్నాడు. అంటే వెంటనే ఆ తపస్వి తెలివి తప్పి పడిపోయాడు. రామయ్య ఇంటికి రాగానే స్వామీ నా ప్రశ్న ఆడిగేరా అంటుంది, హా: అడిగేను నీ ప్రశ్న అడగగానే ఆయన తెలివి తప్పి పడిపోయారు అంటాడు, వెంటనే చిలుక తెలివి తప్పిపోయింది. రామయ్య అయ్యో అయ్యో అంటూ పంజరం తలుపుతీసాడు చిలుక తుర్రుమని ఎగిరిపోయింది. తపస్వి ఎందుకు తెలివి తప్పేడో రామయ్య గ్రహించలేకపోయాడు, తెలివైన చిలుక గ్రహించి తెలివి తప్పినట్టు నటించి, తలుపు తియ్యగానే ఎగిరింది, తపస్వి నటన చిలుకకు అర్థం అయ్యింది, మీకూ అర్థం అయి వుంటుంది.

# ధూషణ

బుద్ధుడు ధ్యానంలో వున్నారు. ఆయన బయట విషయాలు ఏమి పట్టించుకోవడంలేదు. ఆయన ప్రతీ దినం దినచర్య కూడా ఇదే. ఆ ఊరి ప్రజలలో వుండే గౌడ అనే అతనికి బుద్ధుని మీద ద్వేషం వుండేది. ఆ ద్వేషంని తిట్ల రూపంలో చూపేవాడు. ఒకరోజు బద్ధుడు ధ్యానంలో వుండగా గౌడ తిట్టడం మొదలు పెట్టాడు. సుమారు ఒక గంట పాటు తిట్టాడు. ఎంత తిట్టినా గౌతమ బుద్ధుని మోహంలో చిరునవ్వు తప్ప చికాకు లేదు. అతని ధ్యానం మానలేదు, గౌడ తిట్టడం కూడా మానలేదు. కొంతసేపటికి బుద్ధుడు కనులు తెలిచాడు, ఎదురుగుండా వున్న గౌడను చూసి గౌడా తిట్టండి తిట్టడం ఆపేసేరు, ఎందుకు? అని అడిగేరు. స్మామీ ఒక గంట పాటు మిమ్మల్ని ద్వేషించేను, మీకు కోపం రాలేదా అన్నాడు. అయ్యో మీ తిట్లను నేను స్వీకరించలేదు, నేను స్వీకరిస్తే నాకు కోపం వస్తుంది, స్వీకరించకపోతే కోపం ఉండదు, ఎందుకు వస్తుంది అంటాడు. అయ్యో స్వామీ ఎలా? స్వీకరించలేదు? మీ ఎదురుగానే తిట్టాను కదా? అంటాడు. అలాగా అయితే విను, అంటూ ఒక ఉదాహరణ చెప్పాడు. మీ పొరుగు వారికి ఒక వందరూపాయలు యిచ్చావనుకో నీ వద్ద వారు స్వీకరించలేదు, అప్పుడు ఆ వంద నీ వద్దే వుంటాయి, అలాగే నీ తిట్లు నేను స్వీగరించలేదు కనుక అవి నీ వద్దే వున్నాయి. అర్థం అయ్యింది కదా? నువ్వు తిట్టిన తిట్లన్నీ నీ నోటిలోనే వున్నాయి బాబు! అనవసరంగా ఎదుటి వారిని ధూషించకు. ఆ ధూషణలు నీ వద్దే వుంటాయి. మాటలు వ్యర్థం చేసుకోకు. ఆ మాటలను భగవంతుని నామాలుగా వుచ్చరించు అని బుద్ధుడు బోధపరిచేడు.

# దాత

కృష్ణుడు, అర్జునుడు, ఒకరోజు సాయంత్రం వన విహారంకి వెళ్ళేరు. వారు రోజూ యెలా చర్చించుకుంటారో అలాగే ఇద్దరూ దానం, ధర్మం మీద చర్చించుకుంటున్నారు. ఆ సమయంలో అర్జునుడు, శ్రీకృష్ణునితో అన్నాడు, కృష్ణా అందరం దానం చేస్తాం కదా? మరి కర్ణుని దాన కర్ణుడని ఎందుకంటారు, మేము కూడా దానం చేస్తున్నాం కదా? అంటాడు, వెంటనే కృష్ణుడు అర్జునునితో అంటాడు, అర్జునా సంగతేంటో చూపిస్తాను చూడు అని, అర్జునా ఎదురుగా రెండు కొండలున్నాయి వాటిని బంగారు కొండలుగా మార్చి చూపించాడు. పార్థా, చూడు ఆ కొండలు నువ్వు తీసుకో, తీసుకుని దానం చేయి అంటాడు. అప్పుడు అర్జునుడు సరే అని చుట్టుపక్కల గ్రామాలకు చాటింపు దానం చేస్తాను రేపు రండి అని పిలుపునిస్తారు. గ్రామస్తులు దానం తీసుకోవడానికి వస్తారు. అర్జునుడు పారలతో త్రవ్వి ఒక్కొక్కరికి దానం చేసాడు, ఆ బంగారు కొండను ఎంత త్రవ్వినా తరగడంలేదు, కానీ ప్రజలకు బంగారం దానం చేస్తూ వుంటే ప్రజలులోని ఆనందం, వారి పొగడ్తలు విని అర్జునుడు వుబ్బిపోయాడు. రెండు రోజులు ఇలా దానం చేసి పార్థుడు అలసిపోయాడు, కానీ బంగారు కొండ తరగలేదు. కృష్ణా యింక నా వల్ల కాదు నేను ఇంక కొండను దొలచలేను అని అర్జునుడు అలసటతో చతికలపడ్డాడు. అప్పుడు కర్ణుని పిలిచేడు కృష్ణుడు. కర్ణుడు వచ్చి నమస్కరించి, పిలిచారా కృష్ణా అని అడిగేడు, అవును కర్ణా! ఆ కనిపిస్తున్న బంగారు కొండలు నీకు యిచ్చేను, నువ్వు ఎలా దానం చేస్తావో చెయ్యి అంటాడు. వెంటనే కర్ణుడు గ్రామస్థులను పిలిచి, ఆ కొండలలోంచిమీకు కావలసినంత బంగారం తీసుకోండి అని వారికి దానం చేసి వెనుతిరిగి వెళ్ళిపోయాడు, అప్పుడు కృష్ణుడు నవ్వుతూ అర్జునునితో నువ్వు పొగడ్తలకు సంతోషించేవు, కర్ణుడు పొగడ్తలకు ఆశించలేదు వారికి ఒక్కక్షణంలో దానం

ఇచ్చి వెళ్ళిపోయాడు, అందుకే అతను దాన కర్ణుడు అయ్యాడు. దానం చేసినట్లు వ్యక్తి తన రెండో చేయికి కూడా తను దానం చేసనట్లు తెలియకూడదు అంటాడు. అదే గుణం కర్ణునిలో వుంది, చూసావా? అందుకే అతను దాన కర్ణుడు అయ్యాడు అని శ్రీకృష్ణుడు అర్జునికి చెప్పేడు.

# నిజాయితీ

పాతలీపుత్రంలో నరసింగ్ అనే రాజు ఉండేవాడు. ఈయన చాలా మంచివాడు, రాజ్యాధికారం చాలా బాగా నిర్వర్తించేవాడు, ప్రజలకు రాజు మీద, రాజుగారికి ప్రజల మీద మంచి అభిప్రాయం ఉండేది. నరసింగ్ ఆధీనంలో ప్రజలు చాలా కులాసాగా ఉన్నారు. దీనికి కారణం రాజుగారి యొక్క నీతి, నిజాయితీలు. ఇది ఇలా ఉండగా అతని మనసులో చింతన వచ్చింది, తనకి సంతాన లేమి వల్ల తన తదనంతరం రాజ్య అధికారం ఎవరికి ఇవ్వాలా? అని ఆలోచన చేసి ప్రజలలోనే తగిన యువకుని వెతికి అతనికి పట్టాభిషేకం చెయ్యాలని అనుకుని తన రాజ్యంలో ప్రకటన వేయించాడు అది ఏమిటంటే రాజ్యంలో పద్దెనిమిది సంవత్సరముల యువకుల నుంచి ఇరవై ఐదు సంవత్సరముల వారిని రాజు గారి వద్దకు వచ్చి కలిస్తే అందులో అర్హులైన వారిని రాజుని చేస్తానని దండోరా వేయించాడు, అతను చెప్పిన సమయంకి ఆ రాజ్యంలోని యువకులు అందరూ హాజరు అయ్యారు. వారిని రాజు ఆహ్వానించి వారిని గౌరవించి వారి అందరికీ ఒక విత్తనం, ఒక గోలెం, మట్టి కావలసినంత ఎరువు ఇచ్చి మీరు మొక్కలు వేసి పూలు పూయించి, నేను ఒక సంవత్సర గడువు ఇస్తాను, ఆ గడువులో మీరు అందమైన మొక్కలను నా వద్దకు తీసుకురండి అప్పుడు నేను చూసి రాజుని ఎవరిని చెయ్యాలో నిర్ణయిస్తాను అంటాడు అలాగే అని సంతోషంగా ఇంటికి తీసుకుని వెళ్ళి మొక్కలు వేస్తారు. అందరి యువకులకి మొక్కలు వస్తాయి. ఒకనికి మాత్రం మొక్కలు రావు. అతను విచారంగా ఉంటాడు, మా అందరికీ అందమైన మొక్కలు వచ్చేయి, నీకు రాలేదు. అయ్యో! అని అందరూ ఆ యువకుని హేళన చేస్తారు. గడువు పూర్తయి, అందరూ బయలుదేరి ఈ యువకుని రమ్మంటారు, నేను రాను నాకు మొక్కలు రాలేదు అని ఆ యువకుడు రాజదర్బారుకి

వెళ్ళనంటే వాళ్ళ అమ్మ నువ్వు వెళ్ళు బాబూ, నువ్వు అందరిలాగే మొక్కవేసావు నీకు రాకపోతే నువ్వు ఏం చేస్తావు, వెళ్ళి నీ సంగతి చెప్పు అంటుంది. ఆ యువకుడు తన మొక్కరాని గోలెం చాటున పెట్టుకొని వెళతాడు. అందరూ తమ అందమైన గోలేలు రాజదర్బారులో బల్ల పై పెట్టారు. ఈ యువకుడు వెనక్కు గోలెం ఉంచితే రాజుగారు అబ్బాయి మీరు మీ గోలెం తీసుకుని రండి అంటారు. ఆ అబ్బాయి గోలెం మొక్క లేనిది పెడతాడు రాజు అతని చెయ్యి పట్టుకొని ఇతనే మన అవబోయే రాజు, ఈయన నిజాయితీపరుడు నేను ఉడకబెట్టిన గింజ ఇచ్చేను, ఎవరికీ మొక్కలు రావు. వీరు గింజ మార్చి వేరే గింజ వేసి మొక్కను తెప్పించేరు. ఈ అబ్బాయి నేను ఇచ్చిన ఉడక పెట్టిన గింజ వేసాడు. అదే అతని నిజాయితీ. నిజాయితీపరులే రాజ్యం సమంగా చేస్తారు కనుక ఈయనే రాజు అని సభలో చెప్పేరు.

# తన లోసుగు

నరసీపట్నం దగ్గర సీలేరు గ్రామంలో ఒక బ్రాహ్మణుడు, భార్య ఉ ండేవారు. వారికి సంతానం లేదు ఆ కారణం వల్ల వారికి వండుకోవడం తినడం తప్ప మరొక పని లేదు. ఆ బ్రాహ్మణుడు రకరకాల కూరగాయలు తెచ్చి భార్యను వంట చేయమనేవాడు, ఆమె అతనికి నచ్చిన వంట చేసి పెట్టేది. రోజూ పాపం ఆమె అతనికి నచ్చినట్టే చేసేది, ఆయన మాత్రం విన్నావా చెవిటి ముఖమా అని ఆఖరున అనేవాడు. ఆవిడ యేమీ జవాబు చెప్పేది కాదు. ఒక రోజు ఆ భర్తకి తన భార్యకి చెముడు అని అనుమానం వచ్చి ఒక డాక్టరు వద్దకు వెళ్ళేడు, అతనికి తన భార్యకు చెముడు ఉన్నట్టు అనుమానంగా ఉ ందని, ఆమెని అడగడానికి మొహమాటంగా ఉందని ఏదేనా సలహా ఇమ్మంటాడు. అప్పుడు ఆ డాక్టరు అతనికి సలహా ఇస్తాడు ముందు ఇరవై అడుగుల దూరంలోంచి పిలిచి మాట్లాడు, ఆమె పలకకపోతే పది అడుగుల దూరంలోంచి పిలువు అప్పుడు పలకకపోతే ప్రక్కనించి మాట్లాడు. దానిని బట్టి ఆవిడ వినికిడి శక్తి మనకు తెలెస్తుంది అని డాక్టరు అన్నారు, అలాగేనండీ అంటూ ఇంటికి వెళ్ళి ఇరవై అడుగుల దూరంలోంచి ఏమేవ్ వంట ఏం చేసావ్ అన్నాడు మళ్ళీ పది అడుగుల దూరంలోంచి ఏమేవ్ వంట ఏం చేసావ్ అని మరల దగ్గిరగా ప్రక్కన నిలబడి ఏమేవ్ వంట ఏం చేసావ్ అన్నాడు, అబ్బ, అబ్బ, అబ్బ మూడుసార్లు నేను చెప్పానండీ. మీ చెవుడుతో నేను వేగలేను, మీకు నేను చెప్పింది వినిపించక చస్తున్నా చెవిటి  ముఖమా ఒకసారి డాక్టరుని కలవండి, నేను రోజూ వేగలేక పోతున్నా అన్నది. భర్త గతుక్కుమని ఆ నాకు చెముడా నాకా అయ్యో అని తన నిజం గ్రహించి తన నైజం తెలుసుకుని భాధపడ్డాడు. మనిషికి తనలోని లోసుగు తెలియదు, ఇతరుల యొక్క లోసుగులు వెతుకుతారు. ఇది మానవ నైజం. అర్థం అయింది కదా!

# స్వధర్మం

రాజమహేంద్రవరంలో ఒక సాధువు తన శిష్యులతో పాటు నివాసం ఉండేవాడు అతను రోజూ నదిలో స్నానం చేసేవాడు. ఆ తరువాత బిక్షాటన చేసి తన జీవితం వెళ్ళబుచ్చేవాడు. ఒక రోజు అతను నదిలో స్నానంకి వెళ్ళేడు అతను చూస్తుండగా ఒక తేలు నదిలో పడిపోయింది. ఈ సాధువు ఆ తేలుని తీసేసి ఒడ్డున వేసేలోగా ఆ తేలు సాధువు చేతి మీద కుట్టింది వెంటనే ఆ తేలును నదిలో వదిలేసాడు. మరల తేలుని తీసాడు మరల ఆ తేలు కుట్టింది, మరల నదిలో జార్చివేసాడు. మళ్ళీ తేలుని తీసాడు మళ్ళీ సాధువుని తేలు కుట్టింది ఈ విధంగా ఆరు సార్లు అతను తేలుని తీయడం అది అతనిని కుట్టడం జరిగింది. ఆఖరున ఆ తేలుని రక్షించి ఒడ్డున ఉంచాడు, సాధువు బాధను భరించలేక మూర్ఛపోయాడు. అతనిలోని విషాన్ని శిష్యులు తీసి అతనిని యింటికి తీసుకుని వచ్చేరు అతను బాధను తట్టుకోలేక మగతగా పడుకున్నాడు. అతనికి శిష్యులు సపర్యలు చేసి తెలివి వచ్చేక స్వామీ మీరు అన్ని సార్లు ఆ తేలుని ఎందుకు రక్షించేరు అది విష పురుగు అని తెలిసి కూడా యెందుకు అలాచేశారు. అప్పుడు సాధువు అన్నారు తేలు ధర్మం తేలు చేసింది, నేను బాధపడి కూడా ధర్మాచరణ చేసాను, నా ధర్మం నదిలో కొట్టుకునే తేలును రక్షించడం. దాని ధర్మం కుట్టడం, అది చేసిన పని తప్పు కాదు. ఎవరి ధర్మం వారు నిర్వర్తించడం అవివేకం కాదు. అందుకు మీరు బాధపడకండి నా విషం తీసినందుకు నేను మీకు కృతజ్ఞుడను అని సాధువు శిష్యులతో అంటారు.

# అసలైన తీర్పు

ఒక ఊరిలో ఒక పండితుడు ఉండేవారు. ఈ పండితుడు రోజువారి తన పని అయ్యాక దేముని సేవ చేసేవాడు. అంటే ఉపనిషత్ మొదలగు వేదాంత విద్య తెలుసుకునే పుస్తకాలు చదివి గుడులకు వెళ్ళి అక్కడ దేముని అర్చించి, తిరిగి వచ్చేవాడు. ఎప్పుడు చూసినా ఇతను పూజలలో నిమఘ్నమై ఉండేవాడు. ఎక్కువగా జ్ఞానాన్వేషణలో ఉండేవాడు. రైతుకి మాత్రం వేరేవారి పొలంలో కూలి చేసుకోవలసి వచ్చేది. తనకి స్వంత పొలం లేదు రోజంతా కష్టపడాలి. భగవంతుని నామ జపం చేయడానికి సమయం దొరకడం లేదు ఆ పండితునిలాగా నేను చేయలేకపోతున్నాను అనే బాధఉండేది. భగవంతుని ఎలా తలుచుకోవడం అని రోజూ ఆలోచన వచ్చేది. రోజూ ఈ రైతు కూలికి వెళుతూవుంటే ఈ పండితుడు తారసపడి, నువ్వు దైవాన్ని తలుచుకోవడంలేదు, నేను చూడు ఎన్ని గంటలు పూజ చేస్తానో అని చూపులతోనే చెప్పి, ఏహ్యంగా రైతుని చూసేవాడు, అతనికి నేను చేస్తాను అన్న అహం ఉండేది. రైతుకి, పండితునికి కూడా వృద్ధాప్యం వచ్చింది, వీరు ఇరువురూ కూడా కొన్ని రోజులకు చనిపోయారు. ముందు పండితుడు, పండితుని వెనుక రైతు యమలోకం వెళ్ళి, ప్రక్కప్రక్కనే నిలబడ్డారు. అక్కడ యముడితో స్వామీ చిట్టా చూడండి అని చిత్రగుప్తుడు అంటాడు, పండితుడు మంచి పుస్తకాలు చదివి జ్ఞానాన్ని తెచ్చుకున్నాడు, పూజలు చేసాడు కాని ఇతనిలో నేను నాకన్నీ తెలుసు అన్న అహంవల్ల అన్నీ వ్యర్థం అయి 'నరక' ప్రాప్తి అయింది, కాబట్టి పండితునికి నరక ప్రాప్తి కలిగింది. పండితుడు నరకానికి వెళ్ళాడు. ఇంక రెండవ అతను రైతు చాలా కష్టపడి కూలిచేసి కుటుంబ పోషణ చేస్తూ, నామం జపించలేకపోతున్నాను అనే బాధ ఉండేది. నామం జపం చెయ్యాలని కోరిక

ఉంది పరిస్థితుల వల్ల చెయ్యలేదు, కనుక ఇతనిని స్వర్గంకి పంపాలి అని అన్నాడు. యముడు ఇద్దరికీ సరిగ్గా శిక్ష వుందని చిత్రగుప్తునితో చెపుతాడు. చెప్పిన తరువాత యముడు అంటాడు చూసావా అహం వల్ల మనం చేసిన మంచి పోతుంది, మానవునికి నేను అన్న అహం ఉండకూడదు, చేసిన ఫలం అంతా వ్యర్థం అవుతుంది.

# సంచిత కర్మ

సిరిపురంలో చిట్టిబాబు అనే అతను ఉండేవాడు ఈయన చాలా మంచివాడు. చిట్టిబాబు అసలు తిండి కూడా లేకుండా ఉండేవాడు చాలా పేదవాడు. ఈ చిట్టిబాబుకి తన మీద తనకే అసహ్యాం కలిగేది. ఎందుకు ఇంత పేదగా ఉన్నానా అని అనుకునేవాడు. ఈ చిట్టిబాబు ఎక్కడ సాధువులు కనిపించినా నేను ఇంత పేదగా ఉండడానికి కారణం అడిగి తెలుసుకుందామని ప్రతీ సాధువుకూ నమస్కరించి నేను ఎందుకు ఇంత పేదగా ఉన్నాను అని అడిగేవాడు, ఏ సాధువు జవాబు ఇచ్చేవాడు కాదు, నిశ్శబ్దంగా వూరుకునేవారు. చిట్టిబాబు ప్రతీరోజు అడిగే విధంగా ఆ రోజు కూడా ఒక సాధువు వస్తే నేను ఇంత పేదగా ఉన్నాను ఎందుకు? అని అడిగేడు. అప్పుడు సాధువుకి జాలి కలిగి దేవుని ప్రశ్న వేస్తాడు. ఈ సాధువుకి తన తపశక్తి వలన దేవునితో మాట్లాడే శక్తి వుంది. దేముడు అంటాడు ఇతనికి పూర్వజన్మ సుకృతం అంటే సంచిత పాపం వల్ల ఈ గతి కలిగింది, అతనికి ధనం రాదు అంటాడు. సాధువు పాపం ఇంత పేదగా వున్నాడు మీకు జాలి కలిగి ఒక ప్రయత్నం చెయ్యండి అతనికి అందకపోతే వదిలేద్దాం అంటాడు. అప్పుడు దేవుడు నువ్వు చూడు, నేను అతనికి ధనం ఇస్తాను దొరికిందో లేదో అంటాడూ, ఒక నగల మూట అతను రోజూ నడిచే దారిలో పడవేస్తాడు, నేను రోజూ ఈ దారిలోనే వెళుతున్నాను కదా! ఈ రోజు కళ్ళుమూసుకుని నడుస్తూ వెళతాను అనుకుంటాడు చిట్టిబాబు, ఈ నగల మూట కాలికి తగిలితే తోవలో రాళ్ళు వేస్తారు అని కాలితో తన్నేసి తిట్టుకుంటూ కళ్లు మూసుకుని వెళతాడు. ఆ నగల మూట అతనికి అందదు. ప్రాప్తం లేనిది మనకు దొరకదు సాధువుతో దేవుడు అంటాడు. చూసావు కదా? అతను వెళ్ళే తోవలో నగలు వేసినా అతనికి దొరకలేదు. అతని పూర్వజన్మలో చేసిన కర్మల వల్ల అతనికి ధనప్రాప్తిలేదు. అది ఎన్ని రోజులుండాలో అన్ని రోజులు ఉంటుంది అని దేవుడు సాధువుకు చెపుతాడు.

# దేవునికి కృతజ్ఞత

ఒక ఊరిలో ఒక గొర్రెల కాపరి ఉండేవాడు. ఆ అబ్బాయి గొర్రెలను మేతకు వదిలేసి మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవడం అలవాటు. అక్కడ ఒక పెద్ద బాదమ్ చెట్టు ఉంది. ఆ బాదమ్ చెట్టు నీడలో అతను పడుకుని విశ్రాంతి తీసుకొని రోజు ఏవో పాటలు పాడుకోడం లేదా ఆకాశం చూడ్డం ఆ అబ్బాయి పని. ఒక రోజు ఆ గొర్రెల కాపరి చెట్టు కింద పడుకుని ఆలోచిస్తున్నాడు. ఇంత పెద్ద చెట్టు, ఆ చెట్టుకు చిన్న కాయలు, ఏం బాగులేదు, దేవుడికి అసలు తెలీదు గుమ్మడికాయలు ఆ తీగలకి వేలాడుతాయి, చిన్నకాయలు పెద్ద చెట్టుకు అసలు దేవుడు ఊహించలేదు. గుమ్మడికాయలు ఆ పెద్ద చెట్టుకు కాచి, ఆ చిన్న కాయలు ఆ చిన్న కాడకు కాస్తే బాగుణ్ణు అనుకుని, ఏమిటో అంతావింత అని మనసులో అనుకుని, గొర్రెల వద్దకు వెళతాడు మరల మరునాడు యధాప్రకారం అలసటగా ఉండి పడుకుని నిద్రపోతాడు. అతను నిద్రలో ఉ ండగా ఒక కాయ అతని మీద పడుతుంది. అతను ఆశ్చర్యంగా లేచి చూస్తూ ఔరా? దేవుడు ఎంత తెలివైనవాడు ఆ పెద్దకాయ దీనికి కాస్తే నేను కాస్త చచ్చేవాడిని చిన్నకాయ కనుక నేను బ్రతికి ఉన్నాను. అనవసరంగా దేవున్ని అన్నా, దేవుడు ఏది చేసినా మన మంచికే చేస్తాడు. భగవంతుడు అనంతుడు అతని సృష్ఠి అమోఘం అని ఆ గొల్ల పిల్లాడు తన మీద గుమ్మడికాయ పడనందుకు సంతోషించి, దేవుడుకి ధన్యవాదాలు మరీ మరీ తెలిపాడు.

# అత్యాశ

గన్నవరం గ్రామంలో ఒక ధనవంతుడు గురవయ్య అనేవాడు ఉండేవాడు. ఇతనికి చాలా ధనం ఉండేది అంత ధనం ఉన్నా కూడా ఎవరికీ ఒక్క రూపాయి కూడా దానం చేసేవాడు కాదు. ధనం ఎక్కువ అవుతున్న కొద్దీ ఇతనికి ఆశ కూడా ఎక్కువ అయ్యింది ఒక రోజు గురవయ్యకు బయట ఊరికి వెళ్ళవలసి వచ్చింది, తనతో తీసుకుని వెళ్ళడానికి యాభై రూపాయ కాసులు ఒక గుడ్డ సంచిలో పెట్టుకుని బయలుదేరాడు, అతని అజాగ్రత్త వల్ల ఆ రూపాయల సంచి జారి పడిపోయింది. ఎంత వెతికినా దొరకలేదు, ఆఖరికి అతను విసిగిపోయి గురవయ్య గారి డబ్బు సంచి పోయింది అందులో యాభై రూపాయలు ఉన్నాయి, ఎవరికైనా దొరికితే వారు ఆ సొమ్ము నాకు ఇస్తే బహుమతి ఇస్తాను అని ప్రకటన చేసాడు, ఎవరికీ ఆ ధనం దొరకలేదు. గురవయ్యకి బెంగ ఎక్కువ అయింది. ఏం చేయడానికి పాలుపోలేదు. ఒక రోజు ఒక చిన్న పాప వారి ఇంట్లో పనిచేసే నౌకరు కూతురు వారి వాకిలిలో ఆడుకుంటుంటే ఆ సంచి దొరికింది ఆ పాప వాళ్ళ నాన్నకు ఆ సంచి ఇచ్చింది ఆ నౌకరు ఆ సొమ్ము గ్రామ పెద్దకు ఇచ్చాడు. ఆయన డబ్బు సంచీ దొరికింది, పోయినవారు మా దగ్గరకు వస్తే ఇస్తాను అని ఊర్లో దండోరా వేయించేడు. గురవయ్య తనదే సంచీపోయిందని వెళ్ళాడు. అక్కడకు వెళ్ళాక గురవయ్యను గ్రామ పెద్ద నీ సంచిలో ఎంత ఉంది? అంటే ఆశకొద్ది డెబ్బై ఐదు రూపాయలున్నాయి అని అబద్ధం చెప్పేడు. సంచిలో యాభై రూపాయలున్నాయి. పాపని అడిగితే పాప నాకు దొరికిన సంచి అలాగే నాన్నకి ఇచ్చాను బాబూ! నాకు ఏమీ తెలియదు అంటుంది. నౌకరు కూడా పాప తెచ్చిన సంచీ అలాగే తెచ్చాను బాబూ అంటాడు. గురవయ్య గారూ మీవి డెబ్బై

ఐదు రూపాయల సంచీ కదా? ఇది యాభై రూపాయల సంచి, ఇది మీది కాదు. మీ సంచి తెచ్చి ఎవరైనా ఇస్తే మీకు కబురు చేస్తాను. యాభై రూపాయల సొమ్ముకి ఎవరూ రాలేదు కనుక ఈ పాపకు కానుకగా ఇస్తాను అని గ్రామ యజమాని పలికి ఆ డబ్బు సంచి ఆ చిన్న పాపకు ఇస్తాడు గురవయ్య మారు పలుకలేదు.

# విలువ గల దుప్పట్ల

కుషీ నగర్‌లో ఒక దుప్పెనల వ్యాపారి ఉండేవాడు. అతని వద్దకు విదేశాల నుంచి కూడా దుప్పెనల కొనుగోలు చేయడానికి వస్తుండేవారు. ఇతనికి పెద్ద దుప్పెనల కర్మాగారం ఉంది. ఇతని వ్యాపారం బాగా వృద్ధిలోకి వచ్చింది. ఈ వ్యాపారికి వయసు పైబడి ఇంక వ్యాపారం చేయలేనన్న శంక పట్టుకుని తన తరువాత ఈ వ్యాపారానికి ఎవరు అర్హులో ఎవరికి ఇవ్వాలా అన్న ఆలోచనలో పడ్డాడు. ఈ వ్యాపారికి ముగ్గురు కుమారులు ఉన్నారు. వారి అర్హత తెలుసుకోవడం కోసం అతను కొడుకులను పిలిచి మీలో ఎవరిని ఈ కర్మాగారానికి యజమానిని చెయ్యాలో తెలుసుకోడానికి మీకు ఒక పరీక్ష పెడతాను . ఈ పరీక్ష వ్యాపారానికి సంబంధించినదే మీలో ఎవరు అర్హత పొందితే వారిని యజమానిని చేస్తాను అంటాడు, ముగ్గురూ సరే అని తయారుగా ఉన్నాం అంటారు. సరే అయితే నాతో రండి మీ పరీక్ష ఏమిటో చెపుతాను అని వారిని, బౌద్ధభిక్షువులు ఉన్న ఆశ్రమానికి తీసుకువచ్చి, అక్కడ దుప్పెనలతో ఉన్న మూడు సంచులు ముగ్గురుకీ ఇచ్చి, ఈ దుప్పెనలు వీరికి మీరు అమ్మి, సాయంత్రం మీ అనుభవాలు, ధనం తీసుకురండి అని అతను వెళ్ళడానికి తయారు అయ్యాడు, అప్పుడు ముగ్గురు కుమారులు నాన్నగారూ ఈ భిక్షువులు బోడి గుళ్ళతో ఉన్నారు, వీరికి దుప్పెనల అవసరం రాదు అంటారు. మేము ఎలా అమ్ముతాము అంటారు. అదే బాబు మీ వ్యాపార చాతుర్యం చూపించండి అని ఆయన వెళ్ళిపోయాడు. ముందు పెద్దకొడుకు ఆశ్రమానికి వెళ్ళి ఆ భిక్షువులకు నమస్కారం చేసి బాబు ఈ దుప్పెనలు వెలకట్టలేనివి సుఖం అనుభవించండి మీకు ఎక్కడైనా దురద వేస్తే గోక్కోవచ్చు తీసుకోండి అని వినయంగా అంటాడు, వారు పది దుప్పెనలు తీసుకున్నారు,

ఇంక రెండవవాడు వారి వద్దకు వెళ్ళి నమస్కరించి స్వామీ ఈ ఆశ్రమానికి చాలా మంది వచ్చి పోతూవుంటారు వారు బస చేసిన గదులలో ఈ దువ్వెనలు పెడితే వారు తల దువ్వుకుని సంతోషిస్తారు అంటారు. వారు యాభై దువ్వెనలు అతని వద్ద  కొంటారు. ఇంక మూడో అబ్బాయి భిక్షువుల వద్దకు వెళ్ళి స్వామీ నేను దువ్వెనలు అమ్మకానికి తెచ్చాను, మీరు ఈ దువ్వెనల మీద బౌద్ధ ధర్మ సూత్రాలు కొట్టించి వచ్చిన భక్తులకు కానుక ఇస్తే వారు రోజూ మరచిపోకుండా మీ ధర్మసూత్రాలు జ్ఞాపకంగా చదివి రోజూ ఆచరణలో పెడతారు అంటే వారు వెయ్యి దువ్వెనలు తీసుకుంటారు. ముగ్గురు సాయంత్రం ఇంటికి వెళ్ళి ఎవరు ఎలా అమ్మి సొమ్ము తెచ్చారో తండ్రికి చెపితే తండ్రి విని ఆనందించి చిన్న వాని చాతుర్యం, తెలివికి సంతోషించి కర్మాగారంకి యజమానిని చేసి, అన్నలను ఈ అబ్బాయికి సహాయకులుగా నియమించి అతను విశ్రాంతి తీసుకుంటాడు. చాతుర్యం ఉంటే ఎక్కడైనా జయించగలం.

# నిర్మలత

ఒక సారి ఇద్దరు బౌద్ధ భిక్షువులు వారి ధర్మప్రచారం కోసం ఒక ఊరి నుంచి ఇంకొక ఊరు వెళ్ళి వారి ధర్మ ప్రచారం చేసేవారు. వారికి అలసట కలిగినపుడు మధ్యలో ఆగి విశ్రాంతి తీసుకునేవారు. ఇది వారి యొక్క పద్ధతి. వీరికి ఇంకొక పద్ధతి ఉండేది అది ఏంటంటే బౌద్ధ భిక్షువులు ఎప్పుడూ స్త్రీలను ముట్టకూడదు, మాటలాడకూడదు కలలో కూడా స్త్రీలను తలచకూడదు ఒకరోజు వీరు ఇరువురూ ఒకనది ఒడ్డున నుంచి నడుచుకుంటూ వెళు తున్నారు. వీరు నది దాటవలసి ఉంది కానీ నది దాటడానికి ఒక తెప్ప కాని నౌక కాని లేదు ఈదుకుంటూ వెళ్ళాలి. వీరికి ఈత వచ్చు, నదిని దాటగలరు. అదే ఒడ్డున ఒక యువతి బోరున ఏడుస్తూ కనిపించింది. ఆమెకి ఈత రాదు. ఆ ఒడ్డుకు అత్యవసరంగా వెళ్ళాలి ఈ భిక్షువులు ఆమె వద్దకు వచ్చి కారణం అడిగితే ఆ ఒడ్డుకు వెళ్ళాలి, కాని నాకు ఈత రాదు ఎలా వెళ్ళాలి అంటూ మరల ఏడుపు మొదలు పెట్టింది. ఆ బౌద్ధభిక్షువులలో ఒక అతను ఆమెను భుజం మీద వేసుకుని మోసుకుంటూ వెళ్ళి ఆ ఒడ్డున చేర్చాడు మళ్ళీ తన తోటి భిక్షువుని వద్దకు వచ్చేడు మరల వారు అలా నడుచుకుంటూ కొంత దూరం వీరు వెళ్ళారు హఠాత్తుగా రెండవతను నువ్వు ఈ రోజు చెయ్యకూడని పని చేసావు, ఇది చాలా తప్పు నువ్వు అలా స్త్రీలను ముట్టుకోకూడదని తెలుసు కదా అంటాడు, అయ్యో నా మోత ఎప్పుడో ఒడ్డున పడేసాను ఇంకా నువ్వు మోస్తున్నావా? అంటాడు, అని ఇంక మోయకూడదు అని నీ మనసుకు ఆజ్ఞాపించు, ప్రశాంతంగా ఉండు అని జ్ఞాన భోధ చేసాడు. నీ మనసుని స్వచ్ఛంగా ఉంచుకో ఆ మనసులో విషం పెట్టకు అంటారు.

# కష్టార్జితం

మీరటే నగరంకి దగ్గిరలో ఒక గ్రామంలో బీజు అనే ధనికుడు ఉండేవాడు. అయన చాలా కష్టపడి ఆర్జించేడు. అందుచే అతనికి కష్టపడిన వాళ్ళు అంటే చాలా ఇష్టం. ఈ ధనవంతుడికి ఒక కొడుకు ఉండేవాడు, అతనికి ధనం ఖర్చు పెట్టడమే వచ్చు. కానీ పైసా తేవడం రాదు. తండ్రి ధనం ఖర్చు చెయ్యవచ్చు అని అనుకునేవాడు. తండ్రికి మాత్రం కొడుకు పద్ధతి నచ్చేది కాదు. కొడుకు ఎలాగైనా బాగుపడాలనే ఉద్దేశ్యంతో 'బాబూ' రేపటి నుంచి నీ భోజనం ఖర్చు నువ్వు తెచ్చుకో నువ్వు డబ్బు  ఇచ్చి భోజనం చెయ్యి. నువ్వు సంపాదిస్తేనే నీకు భోజనం దొరుకుతుంది అంటాడు. ఈ అబ్బాయి కష్టపడకుండా తినడం అలవాటు మరెలా? డబ్బు వస్తుంది తల్లిని అడిగి ఒక నాణెం తెచ్చి తండ్రికి ఇస్తాడు, తండ్రి ఆ నాణెం నూతిలో పడేసి భోజనం చెయ్యమంటాడు. మాట్లాడకుండా నూతిలో ఆ నాణెం పడేసి భోజనం చేస్తాడు, ఇలా ఒక వారం రోజులు ఇదే విధంగా తల్లి వద్ద నుంచి ఒక నాణెం తెస్తూ వారం గడిచింది. ఈ సంగతి తండ్రి గ్రహిస్తాడు, తల్లిని పుట్టింటికి పంపిస్తాడు. ఇలాగ కాదని తాతని అడిగి నాణెం తీసుకుని యధావిధిగా నూతిలో తండ్రి చెప్పిన వెంటనే వేసి భోజనం చేస్తాడు. ఈ పద్ధతి నచ్చక తాతని కూడా వేరే ఊరు పంపిస్తాడు. ఇప్పుడు కొడుకుకి భోజనం లేదు. ఎలాగేనా ఆర్జించాలని సంతకు వెళ్ళి బియ్యం బస్తాలు మోసి తండ్రికి ఇస్తాడు తండ్రి నూతిలో పారేసి భోజనం చెయ్యి అంటాడు వెంటనే కొడుకు ఏడుస్తూ నేను బస్తాలు మోసి కష్టపడి ఈ నాణెం ఆర్జిచేను చూడు ఎలా కాయలు కాసాయో చేతులు చూపించి నేను నూతిలో వెయ్యను అని ఏడుస్తాడు. అప్పుడు తండ్రి బాబు నేను కూడా అలాగే కష్టపడి ఆర్జించేను మరి నా డబ్బు ఎలా ఖర్చు చేస్తున్నావ్ కష్టపడి సంపాదించిన విలువ నీకు తెలియాలి అందుకే నీకు భోజనం పెట్టను అన్నాను, అని తండ్రి కొడుకుకు జ్ఞానం భోదించి కష్టపడమని చెప్పేడు.